## పొలతల శివరాత్రి ఏర్పాట్లను పరిశీలించిన దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్



పెండ్లిమర్రి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త: ఈనెల 18వ తేదీ మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీమల్లేశ్వర స్వామి దేవస్థానం పొలతలలో భక్తులకు స్వామి వారి, అమ్మవారి దర్శనాలు సులభతరంగా ఏర్పడుటకు క్యూ లైన్లు ఏర్పాటు, పార్కింగ్, కోనేరులు తదితర వాటిని దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ శంకర్ బాలాజీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లను కట్టుదిట్టం చేయాలని ఆయన ఆలయ నిర్వాహకులకు సూచించారు. ఆయన వెంట ఆలయ ఛైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, ఈవో మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గురువారం 09 ఫిబ్రవరి 2023


## హోంగార్డ్స్ పెరేడ్‌ను తనిఖీచేసిన రాయలసీమ రిజనల్ హోంగార్డ్స్ కమాండెంట్ ఎం.మహేష్‌కుమార్



రాయచోటి టౌన్.ఫిబ్రవరి08 ప్రభాతవార్త

జిల్లా కేంద్రమయిన రాయచోటి పోలీస్ కార్యాలయంలోని పరేడ్ మైదానంలో హోంగార్డ్స్ కమాండెంట్ మహేష్‌కుమార్ హోంగార్డ్స్ పరేడ్‌ను బుధవారం తనిఖీ చేశారు. అనంతరం దర్బార్ పరేడ్ సందర్భంగా వారు మాట్లాడుతూ విధి నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి, ఎప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా సమస్య వచ్చినప్పుడు వెంటనే సబ్ డివిజన్ హోంగార్డు ఇన్‌చార్జ్‌లకు గాని, రిజర్వ్ ఇన్స్పెక్టర్‌కు గాని తీవ్రమైన సమస్య ఎదురైనప్పుడు, ఆర్ఐ ద్వారా ఉన్నతాధికారులకు తెలియజేసి సమస్య పరిష్కరించుకోవాలని సూచించారు. హోంగార్డ్సుకు సంబంధించిన సమస్యలను వారికి విన్నవించగా వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ మహబూబ్‌బాబాషా, హోంగార్డ్స్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ జావిద్, పోలీస్ మోటర్‌వాహనాల ఇన్స్పెక్టర్ మహబూబ్ వలి, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్‌లు అమర్‌నాథరెడ్డి, రామస్వామిరాజు, సబ్ డివిజనల్ హోంగార్డ్స్ ఇన్‌చార్జ్‌లు రెడ్డినాయక్, వెంకటయాదవ్, హోంగార్డ్స్ పాల్గొన్నారు.

# నాగుల చెరువు కబ్జా బాబోయ్... కబ్జా



### అర్ధ ఎకర నాగుల చెరువు ఆక్రమణ - రిజిష్టర్ భూమిలోకి నాగుల చెరువు ఆక్రమణ

### -రూ.6 కోట్లు పైగా చెరువు స్థలం ఆక్రమణలో పలువురి పాత్ర - క్రింది స్థాయి నుండి అధికారుల వరకూ ముడుపులు..!

### - చెరువు ఆక్రమణపై అధికారులు మౌనం!! - ఉన్నతాధికారులకు తప్పుడు నివేదికలు

బద్వేలు, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త : పట్టణ నడిబొడ్డున ఉన్న నాగుల చెరువు ఆక్రమణకు గురైందని చెబుతున్నా అధికారులు మౌనంగా ఉన్నారంటే దీని వెనుక పెద్ద హస్తం ఉన్నట్లు కనపడుతుంది. నెల్లూరు రోడ్‌లోని కృష్ణ మందిరం ఆనుకొని ఉన్న సర్వే నెంబర్ 1157 లో ఉన్న రిజిష్టర్ భూమికి ఆనుకొని ఉన్న చెరువు స్థలాన్ని పక్కాగా కబ్జా చేశారని సమాచారంతో సహా అధికారుల దృష్టికి తీసుకెళుతున్నా ఏమాత్రం పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి. దాదాపు 6 కోట్ల రూపాయలు పైగా విలువైన అర్ధ ఎకర నాగుల చెరువు స్థలాన్ని ఆక్రమించేందుకు రంగం సిద్ధం చేసుకొని గత కొద్ది రోజుల క్రితమే ఆక్రమణలు జరిపి క్రింది స్థాయి నుండి కొంత మంది అధికారుల వరకూ ముడుపులు ముట్టచెప్పినట్లు సమాచారం. అందుకే నాగుల చెరువు మీద ఏ వార్తలు వచ్చినా ఉన్నతాధికారులకు తప్పుడు నివేదికలు ఇచ్చి మభ్యపెడుతున్నారు తప్ప, వాటికి సంబంధించిన పూర్తి నివేదకలను ఉన్నతాధికారులకు బద్వేలు అధికారులు ఇవ్వలేదనే అపోహలు ఉన్నాయి. సర్వే నెంబర్ 1157 లో ఎకరా 48 సెంట్లు రిజిష్టర్ భూమిపై హక్కు కలిగిన కొంత మంది వ్యక్తులు వెనుకనే ఉన్న చెరువు స్థలాన్ని చదును చేసుకొని ఆక్రమించారు. మొత్తం 2 ఎకరాలకు పైగా స్థలాన్ని సిద్ధం చేసుకొని ప్లాట్ల రూపంలో క్రయ, విక్రయాలు జరిపేందుకు రంగం సిద్ధం చేశారు. అనివార్య కారణాల వల్ల ప్లాట్ల రూపంలో లే అవుట్లు వేసి అమ్మకుండా గుత్తబేరంగా వెనుక చెరువు స్థలంతో సహా కలిపి అమ్ముకునేందుకు సిద్ధం చేసినట్లు సమాచారం. పట్టా భూమిని అమ్ముకునే హక్కు ఆ వ్యక్తులకు ఉండొచ్చు. కానీ చెరువు స్థలాన్ని కలుపుకొని అమ్మే హక్కు ఎవరికీ ఉండదు. ప్రభుత్వానికి సంబంధించిన భూములు, చెరువులు, కుంటలు, కొండలు అమ్మే హక్కు ఎవరికీ లేదన్న విషయం తెలిసి కూడా కొంత మంది అధికారులతో బేరాలు కుదుర్చుకొని అర్ధ ఎకరా నాగుల చెరువు స్థలాన్ని ఆక్రమణకు పాల్పడ్డారంటే ఇంతటి దురదృష్టకరం మరొకటి ఉండదు. ఆ పరిసర ప్రాంతాల్లో సెంటు విలువ 10 లక్షల రూపాయలు పైగా ఉండడంతో వీరు దాదాపు అర్ధ ఎకరా పైగా ఆక్రమించడమేగాక వారి ఆధీనంలో ఉంచుకొని అధికారులను మభ్యపెట్టి సమయానుకూలంగా కోట్లల్లో విక్రయించేందుకు సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. దీని వెనుక అనేక మంది హస్తం ఉన్నట్లు సమాచారం. రెవిన్యూ అధికారులు ఎవరైనా 2 సెంట్లు స్థలం ఆక్రమిస్తేనే పరుగులు పెట్టే వీరు ఎకరాల కొద్దీ చెరువు స్థలం ఆక్రమణకు గురవుతున్నా పట్టించుకోకపోయినప్పటికి అర్థమైందని పలువురు అంటున్నారు. అంతే కాకుండా వీటిని రక్షించాల్సిన నీటి పారుదల శాఖ అధికారులు మరీ నిర్లక్ష్యం వహిస్తున్నారు. పక్కాగా నాగుల చెరువును ఒక పక్క నుండి ఆక్రమించుకుంటున్నారు బాబోయ్ అని చెబుతున్నా కూడా ఏ ఒక్కరిపైన చర్యలు తీసుకున్న పాపాన పోలేదు. క్రింది స్థాయి రెవిన్యూ సిబ్బంది మాత్రం ఆక్రమణకు గురికాలేదని ఉన్నతాధికారులకు తప్పుడు నివేదికలు ఇస్తున్నారే గానీ పూర్తిస్థాయిలో జరుగుతున్న వివరాలను మాత్రం గోప్యంగా ఉంచుతున్నారు. చెరువు స్థలం ఆక్రమణకు గురికాకపోతే చెరువు స్థలంలో ఎందుకు చదును చేస్తారు? రాళ్లు ఎందుకు తోలుతారు? అనేది ప్రశ్నార్థకంగా మారింది. సమయాన్ని బట్టి చెరువు స్థలం వెనుక భాగంలో గోడ నిర్మించే ప్రయత్నం జరుగుతున్నట్లు తెలుస్తుంది. ఈ రోజు కాకపోయినా రేపు అయినా నిర్మాణం జరగడం ఖాయం అని పలువురు అంటున్నారు. దీనిపైన నీటి సంఘం నాయకులు కూడా హై కోర్టుకు వెళ్ళి ఉత్తర్వులు తెచ్చినా అధికారులు పట్టించుకోలేదని నీటి సంఘం మాజీ అధ్యక్షులు సింగసాని శివయ్య ప్రతి నిత్యం పోరాడుతున్నట్లు తెలిపారు. ఏది



ఏమైనా అర్ధ ఎకరా నాగుల చెరువు స్థలం ఆక్రమణకు గురవుతుందంటే ఇటు రెవిన్యూలో గానీ, అటు నీటి పారుదల శాఖ అధికారులలో గానీ ఉలుకు పలుకు లేకపోవడమేగాక ఆక్రమణదారులపై చర్యలు కూడా తీసుకోకపోవడం వెనుక అనేక అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి చెరువు స్థలం ఆక్రమణకు గురికాకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

## ఆంగరంగ వైభవంగా ఒంటిమిట్ట కోదండరాముని బ్రహ్మోత్సవాలు

### ఏప్రిల్ 5 న స్వామి వారి కల్యాణం - ముఖ్యమంత్రి చే పట్టు వస్త్రాల సమర్పణ

### టిటిడి జేఈవో వీరబ్రహ్మం



ఒంటిమిట్ట, ఫిభ్రవరి8, ప్రభాతవార్త: కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలు మార్చి 30నుంచి ఆంగరంగ వైభవంగా నిర్వహించడానికి అన్ని ఏర్పట్లు చేస్తున్నమని టిటిడి జేఈవో వీరబ్రహ్మం తెలిపారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై బుధవారం ఆయన అధికారులతో కలిసి క్షేత్ర స్థాయి పరిశీలన, సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 30 వతేదీన సాయంత్రం అంకురార్పణతో కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభవుతాయని తెలిపారు. ఏప్రిల్ 5వ తేదీన కోదండరాముని కల్యాణం ఆంగరంగ వైభవంగా నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమ ంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లు పై ఆధికారులతో ఇప్పటికే సమీక్ష జరిపి ఆనేక సూచనలు చేశామన్నారు. బ్రహ్మోత్సవాలకు స్వామి వారి కల్యాణానికి హాజరయ్యే భక్తులకు ఏ అసౌకర్యాం కలగకుండా ఆవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నమని ఆయన తెలిపారు. నెల రోజుల ముందు నుంచే టిటిడి ఈ పనులను ప్రారంభించిందని ఆయన తెలిపారు. కల్యాణోత్సవం సందర్భంగా ఏర్పాట్లు చేయాల్సిన గ్యాలరీలు, వాటిలోకి భక్తులను ఆనుమతించాల్సిన విదానం, భక్తులకు తాగునీరు అన్న ప్రాసాదాలు పంపిణి ఏర్పాట్లు పై సమీక్ష జరిపామన్నారు. గ్యాలరీల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ సారి మరింత మెరుగైన ఏర్పాట్లు చేస్తున్నమని చెప్పారు. కల్యాణవేదిక ఆలంకరణ సాంస్కృతిక కార్యక్రమాల కూడా భక్తులను ఆకట్టుకునేలా నిర్వహిస్తామన్నారు. కల్యాణానికి హాజరయ్యే భక్తులందరికి ముత్యాల తలంబ్రాలు ఆందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. టిటిడి ఈవో ధర్మారెడ్డి రెండు వారాల్లో జిల్లా ఆదికారులతో సమన్వయ సమావేశం నిర్వహిస్తారాన్నరు. ఈ కార్యక్రమంలో టిటిడి చీఫ్ ఇంజనీర్ నాగేశ్వరరావు, విద్యుత్ విభాగం ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఆలయ డిప్యూటీ తవోలు గుణభూషన్‌రెడ్డి, సుబ్రమణ్యం, ఈఈ సుమతి, ఆదనపు ఆరోగ్యాధికారి సునీల్‌కుమార్, డిఎఫ్ఓ శ్రీనివాస్, గార్డెన్ ఆదికారి శ్రీనివాస్, ఆదికారులు చంద్రశేఖర్, ప్రత్యేక ఆదికారి రామరాజు తదితరులు పాల్గోన్నారు.

## మిథ్యగా మారిన విదేశీ విద్య

### - ఇచ్చింది గోరంత.. ప్రచారం కొండంత

### - టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులురెడ్డి,



కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త: పేద బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ విద్యార్థుల విద్య మరింత మెరుగు పరుచుకునేలా తెదేపా ప్రభుత్వ హయాంలో విదేశీ విద్య పేరుతో పథకాన్ని రూపొందించిందని నేడు మిథ్యగా విదేశీ విద్య మారిందని టీడీపీ నేతలు శ్రీనివాసులు రెడ్డి, మరిప్రసాద్, బీటెక్ రవి, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, యాటగిరి రాంప్రసాద్‌లు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు విదేశీ విద్యను కొనసాగించాలని కోరుతూ కలెక్టర్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం విలేకరులతో వారు మాట్లాడుతూ బీసీ, ఓబీసీ, కాపు విద్యార్థులకు విదేశీ విద్యాధరణ ఎస్సీ, ఎస్టీలకు అంబేద్కర్ ఓవర్సీ నిధి, మైనార్టీ విద్యారులకు ఓవరీస్ విద్యానిధి పేర్లతో విదేశీ విద్య పథకాన్ని ఐదు సంవత్సరాల పాటు కొనసాగించారన్నారు. ప్రారంభంలో రూ.10లక్షలు ఉన్న సాయాన్ని రూ.15లక్షలకు పెంచిన ఘనత చంద్రబాబుదే అన్నారు. కాగా 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ మూడు సంవత్సరాలు మూలన పడేసి చివరగా 213 మందికి అవకాశం కల్పించి విదేశీ విద్యను మిథ్యగా మార్చారని మండిపడ్డారు. ఇచ్చింది గోరంత.. ప్రచారం కొండంతగా ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విదేశీ విద్యను ప్రోత్సహించాలని విద్యార్థుల సంఖ్యను, నిధులను పెంచాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిలానీబాషా, మాసాపేట శివ, ఆవుల వెంకటేష్, కొమ్మలపాటి సుబ్బరాయుడు, జియావుద్దీన్, అంజి, సుబ్బరాయుడు యాదవ్, రాజశేఖర్, గడ్డం శ్రీనివాసులు, వరప్రసాద్, ఐటీడీపీ నరసింహా, ముని, పెద్దఎత్తున టీడీపీ బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా అభివృద్ధి : ఎమ్మెల్యే

పీలేరు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్తః

పేదల అభివద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని 5 వ సచివాలయం పరిధిలో స్తానిక రాజీవ్‌నగర్ కాలనీ, సాయిబాబాగుడివీధి, ముత్తరాశి వీధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు గురించి వివరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు, పారదర్శకంగా అందుతున్నాయని అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారు ప్రభుత్వం నుంచి అందే సంక్షేమ పథకాలు వారికి అందుతున్నట్లు సంతప్తిని వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలు వైసీపీ అభివద్ధి చూసి ఓర్వలేకనే విమర్శలు చేస్తున్నాయని అన్నారు. నవరత్నాలు వందశాతం అమలుచేశామని తెలిపారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ రత్నశేఖర్‌రెడ్డి, సర్పంచిలు హబీబ్‌బాషా, జగన్‌మోహన్‌రెడ్డి, జడ్పీట కోఆప్షన్ షఫీ, వైస్‌ఎంపీపీలు ఎన్‌వీ చలపతి, హరిత, ఎంపీటీసీ జోహార్, నాయకులు కాలనీ చిన్న , నాగరాజ నాయక్, కళావతి, హుమయూన్, మునీర్, అబీద్, ఉదయ్, ఆనంద్, చక్రధర్, శ్రీనాధరెడ్డి జయపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

## మైనార్టీల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద పీట వేస్తున్నాయి

### జాతీయ మైనార్టీ (అల్ప సంఖ్యాక వర్గాల) కమీషన్ సభ్యులు సయ్యద్ షెహజాది సాహెబా

### జిల్లాలో ప్రధాన మంత్రి 15 సూత్రాల అమలు అనే అంశంపై కలెక్టర్, ఎస్పీ, అధికారులతో సమీక్ష




కడప, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : మైనార్టీల సంక్షేమానికి.. ప్రభుత్వాలు పెద్దపీట వేస్తున్నాయని, వారి సంక్షేమం కోసం.. మైనారిటీ జాతీయ కమిషన్ నిరంతరం పాటుపడుతోందని, అల్పసంఖ్యాక వర్గాలకు ఎక్కడా అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటోందని.. ఆ కమిషన్ జాతీయ సభ్యులు సయ్యద్ షెహజాది సాహెబా పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని వీసీ హాలులో.. నూతన ప్రధాన మంత్రి 15 సూత్రాల అమలు అనే అంశంపై జాతీయ అల్ప సంఖ్యాక, మైనార్టీ కమీషన్ సభ్యులు కుమారి సయ్యద్ షెహజాది.. సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కలెక్టర్ విజయ్ రామరాజుతోపాటు జిల్లా ఎస్పీ కె.కె.ఎన్. అన్బు రాజన్, జేసీ సాయికాంత్ వర్మ, హజ్ కమిటీ ఛైర్మన్ గౌస్ లాజమ్, వేర్ హౌస్ కార్పొరేషన్ ఛైర్మన్ కరీముల్లా, రాష్ట్ర మైనారిటీ కమీషన్ సభ్యులు హిదాయతుల్లా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ మైనార్టీ కమిషన్ సభ్యురాలు సయ్యద్ షెహజాది సాహెబా మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా ఏర్పాటైన జాతీయ మైనార్టీ కమిషన్ మైనార్టీల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర శాసనసభలు చేసిన చట్టాల అమలు తీరును, సమస్యలను పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఈ కమిషన్‌కు సివిల్ కోర్టు అధికారాలు ఉన్నాయని, మైనారిటీలు ఎదుర్కొంటున్న సమస్యలు, హక్కులను విస్మయించే వారిపై కమిషన్ చట్ట పరంగా చర్యలు తీసుకుంటోందన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాల్లో భాగంగా మైనారిటీ వర్గాలకు చెందిన పేదలు ఆర్థికంగా బలపడుతున్నారని ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. ఇలాంటి సంక్షేమ పథకాలను ఇతర రాష్ట్రాల్లో కూడా అమలు చేసేందుకు జాతీయ మైనారిటీ కమిషన్ కు తెలియపరుస్తామన్నారు. అన్ని రాష్ట్రాల్లోను మైనారిటీ ఉద్యోగులు, మహిళలు, కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో ప్రత్యేక కమీషన్ ను ఏర్పాటు చేసి.. వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తోందన్నారు. అనంతరం.. ప్రధానమంత్రి 15 పాయింట్ల కార్యక్రమాల అమలుపై ఆమె సమీక్షించారు. మహిళాభివృద్ధి, శిశుసంక్షేమ శాఖ ద్వారా అందిస్తున్న సేవలు పాఠశాల విద్య నిర్వహణను మెరుగుపరచడం 3. ఉర్దూ బోధనకు విస్తృతమైన వనరులు, మదరసా విద్యను ఆధునీకరించడం ప్రతిభావంతులైన మైనారిటీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందివ్వడం మౌలానా ఆజాద్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ద్వారా విద్యా భోదనను మెరుగుపరచడం. ఆర్థిక కార్యకలాపాలు, ఉపాధి అవకాశాల్లో సమాన వాటా కల్పించడంలో భాగంగా.. పేదలకు స్వయం ఉపాధి, వేతన ఉపాధి సాంకేతిక శిక్షణ ద్వారా నైపుణ్యాల పెంపుదల. ఆర్థిక కార్యకలాపాలకు మెరుగైన రుణ మద్దతు 10. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా రిక్రూట్‌మెంట్స్, మైనారిటీల వర్గాల జీవన స్థితిగతులను మెరుగుపరచడంలో భాగంగా గ్రామీణ గృహనిర్మాణ పథకంలో సమాన వాటా కల్పన, మురికివాడల్లో నివసించే మైనారిటీ వర్గాలు పరిస్థితిని మెరుగుపరచడం, మతపరమైన అల్లర్లలో బాధితులకు పునరావాస కల్పనలో భాగంగా, మతపరమైన విద్వేషాలకు చోటులేకుండా మత సామరస్యాన్ని, శాంతి సౌభ్రాతృత్వాన్ని నెలకొల్పడం, మతపరమైన నేరాలకు సంబంధించి ప్రాసిక్యూషన్ నిర్వహించడం, మత అల్లర్లలో బాధితుల పునరావాసం కల్పించడం మొదలైన అంశాలపై సంబంధిత అధికారులతో ఆమె సమీక్షించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్... మైనారిటీ వర్గాల ప్రజల సంక్షేమం కోసం.. కేంద్ర ప్రభుత్వం అమలు చేసున్న అన్ని పథకాలను.. జిల్లాలో పూర్తిస్థాయిలో అమలు చేయడం జరుగుతోందని.. జిల్లాలో జరుగుతున్న ప్రభుత్వ పథకాలు, పలు అభివృద్ధి కార్యక్రమాలను పిపిటి ద్వారా వివరించారు. పత్రికా సమావేశం నిర్వహించిన కమిషన్ జాతీయ సభ్యులు సయ్యద్ షెహజాది సాహెబాలి సమీక్షా సమావేశం ముగిసిన అనంతరం.. కమిషన్ జాతీయ సభ్యులు సయ్యద్ షెహజాది సాహెబా ప్రెస్ మీట్ లో మాట్లాడారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుండి మైనారిటీ వర్గాలకు చెందిన కుల సంఘాల, ప్రజా సంఘాల ప్రతినిధులు హాజరై.. ఉద్యోగ, వృత్తి పరంగా, ఆర్థికంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఆ కమిషన్ సభ్యులు షహజాది దృష్టికి తీసుకువచ్చారు. వినతులను స్వీకరించిన ఆమె.. వారి సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. స్థానికంగా పరిష్కరించదగిన సమస్యలపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ, జేసిలకు తెలియజేశారు. రాష్ట్ర స్థాయిలో పరిషరించాల్సిన సమస్యలను కమిషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ దృష్టి కి తీసుకెళతామన్నారు. అంతే కాకుండా.. జిల్లాలో హజ్ భవన్, పెద్దదర్గా అభివృద్ధికి కృషి చేయనున్నట్లు.. అందుకే జిల్లా కలెక్టర్, ఎస్పీలు కూడా ఎంతో సహకారం అందివ్వనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో గంగాధర గౌడ్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కృష్ణ కిషోర్, బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. వి. బ్రహ్మయ్య, డ్వామా పిడి యధుభూషన్ రెడ్డి, ఐసిడిఎస్ పీడి ఎం.ఎన్. రాణి, డిఎంహెచ్ఓ డా. నాగరాజు, డీఈవో సి.దేవరాజు, ఎస్.ఎస్.ఏ. పీఓ ఏ..ప్రభాకర్ రెడ్డి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆహారభద్రత చట్టం పటిష్టంగా అమలు చేయాలి

### -చౌకదుకాణాలలో రేషన్ పంపిణీ పక్కాగా జరగాలి -అంగన్‌వాడీ కేంద్రాలలో నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి -వసతి గృహాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం ఇవ్వాలి -రాష్ట్ర ఫుడ్ కమీషన్ ఛైర్మన్ సిహెచ్. విజయప్రతాప్‌రెడ్డి




రాయచోటి, ఫిబ్రవరి08 ప్రభాతవార్త

ఆహార భద్రత చట్టం–2013, పటిష్టంగా అమలు చేయాలని రాష్ట్ర ఫుడ్ కమీషన్ ఛైర్మన్ సిహెచ్.విజయప్రతాప్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని స్పందన హాల్లో జాతీయ ఆహార భద్రతపై సంబందిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో ఈ నెల 6,7వ తేదీలలో రెండు రోజుల పాటు రైల్వేకోడూరు, పుల్లంపేట, పెనగలూరు, నందలూరు, రాజంపేట, లక్కిరెడ్డిపల్లి, సంబేపల్లి, గుర్రంకొండ మండలాలలోని చౌకదుకాణాలు, ఎంఎల్ఎస్ పాయింట్స్, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ప్రభుత్వ వసతి గృహాలు విజిట్ చేయడం జరిగిందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో పౌష్టికాహారం పంపిణీ, చౌకదుకాణాల ద్వారా నిత్యవసరాల పంపిణీకి సంబంధించి అక్కడక్కడ చిన్న చిన్న సమస్యలు ఉన్నాయని వీటిపై సంబందిత అధికారులు దృష్టి పెట్టి పరిష్కరించాలన్నారు. ఇందుకు సంబంధించి స్త్రీ శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, పౌరసరఫరాల అధికారులు తగు పర్యవేక్షణ ఉండాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు, బాలింతలు, గర్భవతులుకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా ఇవ్వాలన్నారు. రేషన్ షాపుల ద్వారా నిత్యవసరాల పంపిణీలో సమస్యలు తలెత్తినట్లయితే సహించేదిలేదన్నారు. అన్నమయ్య జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలు, చౌకదుకాణాలు, వసతి గృహాలలోని సమస్యలను సంబందిత అధికారులు సమన్వయంతో పరిష్కరించుకోవాలన్నారు. అనతరం జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలోని 54 వసతి గృహాలు ఉన్నాయన్నారు. ప్రతి వసతి గృహానికి ఒక నోడల్ ఆఫీసర్‌ను నియమించడం జరిగిందని వీరు హాస్టల్‌లో విద్యార్థులకు ఎటువంటి సమస్యలు ఉన్నా వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేసి పరిష్కరించుకోవాలన్నారు. ఇక నుంచి అంగన్‌వాడీ కేంద్రాలు చౌక దుకాణాలు తరచూ విజిట్ చేయడం జరుగుతుందని అధికారులందరూ జాగ్రత్త వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి ఫుడ్ కమీషన్ సహాయ సంచాలకులు పి.సురేష్, డిఎస్ఓ రఘురాం, డీఈవో రాఘవరెడ్డి, ఐసిడిఎస్ ఇన్‌చార్జ్ పిడి ధనలక్ష్మీ, సోషల్ వెల్ఫేర్ డిడి జాకీర్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు



రాయచోటి.ఫిబ్రవరి08 ప్రభాతవార్త

జిల్లా అంతటా ఉన్న కోర్టులలో ఈనెల 11వ తేదీన జరగబోవు జాతీయ మెగాలోక్ అదాలత్ కార్యక్రమం గురించి కేసులలోని ఇరు పక్షాల వారికి అవగాహన కల్పిస్తూ వారికి కౌన్సిలింగ్ నిర్వహించి వీలు అయినంత వరకు ఎక్కువగా కేసులను డిస్పోజల్ చేయాలని చెప్పి అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యాలయం నుంచి జరిగిన జూమ్ కాన్ఫరెన్సు ద్వారా జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. క్రిమినల్, సివిల్, రోడ్డు ప్రమాదాలు మరియు కుటుంబ తగాదాలకు సంబందించిన కేసులలో ఇరుపక్షాల సమ్మతితో పరిష్కరించాలని అదే విధంగా ఎక్సైజ్ కేసులను కూడా వీలైనంత వరకు ఎక్కువగా డిస్పోజల్ చేయాలని పోలీస్ అధికారులకు తెలిపారు. నోటీసులు అందిన వారు వారి కేసులను లోక్ అదాలత్ లో రాజీ ద్వారా పరిష్కరించుకునేందుకు ముందుకు రావాలని, కేసులు రాజీ ద్వారా పరిష్కరించుకుంటే కోర్టుల చుట్టు ఏళ్ల తరబడి తిరిగే శ్రమ, సమయం తగ్గుతుందని, డబ్బు ఆదా అవుతుందని, సత్వరం పరిష్కారం లభిస్తుందని, ఇరు పక్షాల మధ్య స్నేహపూరిత సంబందాలు ఉంటాయని పేర్కొన్నారు. ఇరు పక్షాల వారు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకునే కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు.

## వీధి దీపాల స్విచ్‌లు ఆవిష్కరణ

పోరుమామిళ్ల రూరల్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడప కు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గౌరవ శాసనమండలి సభ్యులు డిసి గోవిందరెడ్డి , బద్వేల్ శాసనసభ్యులు డాక్టర్ సుధమ్మలు ప్రతి పంచాయతీలోనూ పగలు కూడా వెలుగుతున్న స్ట్రీట్ లైట్లను చూసి ఇందుకు సరైన పరిష్కారం చూడాల్సిందిగా రంగసముద్రం సర్పంచి చిత్తా రవి ప్రకాష్ రెడ్డికి సూచించారు. అందుకు స్పందించిన సర్పంచ్ ఇంటర్నెట్లో పరిశోధించి పగలు ఆటోమేటిగ్గా ఆగిపోయే విధంగా కొన్ని స్విచ్లను కొనుగోలు చేసి ప్రయోగాత్మకంగా కొద్ది రోజులు పరిశీలించారు. వాటి పనితీరుపై సంతృప్తి ఏర్పడిన తర్వాత తన పంచాయతీలో పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయడానికి 1000 స్విచ్లు తన సొంత నిధులను ఉపయోగించి కొనుగోలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బుధవారం ఆ స్విచ్లను ఆవిష్కరించిన శాసనమండలి సభ్యులు డి సి గోవింద రెడ్డి మాట్లా డుతూ చాలా చోట్ల స్ట్రీట్ లైట్లు పగలు కూడా వెలుగుతున్నాయని దీనివల్ల విద్యుత్తు వేస్ట్ అవుతూ ఉందని అలాగే స్ట్రీట్ లైట్ల లైఫ్ కూడా తగ్గుతావుందని వీటి సమస్య పరిష్కారానికి ఆర్డినరీ స్విచులు పెట్టడం వల్ల మన ప్రజలకు దానిని ఆపాలనటువంటి సామాజిక స్పృహ కూడా తక్కువేనని, అంతేకాక ఆ స్విచ్లు ఎండకు వానకు ఎక్కువ దెబ్బ తినడం కూడా జరుగుతుందన్నారు. దీనికి ఒక మంచి పరిష్కార మార్గంగా ఈ ఆటోమేటిక్ స్విచ్ లను ప్రయోగాత్మకంగా రంగసముద్రం పంచాయతీలో ఏర్పాటు చేస్తున్నామని ఇందుకు చొరవ తీసుకున్న రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డిని అభినందిస్తున్నానని ప్రతి పంచాయతీలోనూ సర్పంచ్ లు ఆయన సలహా సూచనలతో ఏర్పాటు చేయడం వల్ల ప్రభుత్వ ధనం చాలా ఆదా చేసిన వారవుతారని తెలియజేశారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో బద్వేల్ మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కల్లూరి రమణారెడ్డి, పోరుమామిళ్ల సిఐ సురేష్ రెడ్డి, పోరుమామిళ్ల జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, చాపాటి సాయినారాయణ రెడ్డిలు పాల్గొన్నారు.

## జీతాలు, పెండింగ్ బిల్లులు చెల్లించకుంటే ఉద్యమం తప్పదు

పోరుమామిళ్ల పిబ్రవరి 8, ప్రభాతవార్త




రాష్ట్రంలోని లక్షలాది మంది ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన నెల వారీ జీతాలు,పెండింగ్ బిల్లుల చెల్లింపులో ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యధోరణి వీడకపోతే ఉద్యమం చేపట్టక తప్పదని ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు పి.రమణారెడ్డి తెలిపారు. బుధవారం పోరుమామిళ్లలోని ఎస్టీయు భవన్ నందు రీజనల్ కన్వీనర్ కె.పుల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో రమణారెడ్డి మాట్లాడుతూ, ప్రతి నెలా ఒకటో తేదీన చెల్లించాల్సిన జీతాలు, ఎపుడు పడతాయో కూడా తెలియని గందరగోళ పరిస్థితులు నెలకొనడం బాధాకర మన్నారు. సకాలం లో జీతాలు అందక సగటు వేతనజీవులు పడే అవస్థలు అన్నీ ఇన్నీ కావన్నారు. ప్రతి నెల జీతాలనుండి మినహాయించి పొదుపు చేసుకున్న జడ్పీపిఎఫ్, ఎపిజిఎల్ఐ లోన్లు,ఫైనల్ పేమెంట్ల కోసం ధరఖాస్తు చేసుకుంటే, నెలల తరబడి చెల్లింపులు చేయకపోవడంతో ఉద్యోగులు పొదుపు చేసుకున్న సొమ్ముపై పలు అనుమానాలు నెలకొన్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సకాలంలో జీతాలు, అరి యర్ బిల్లులు చెల్లించేలా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.బాలరాజు,వాకా చంద్రశేఖర్ మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణం సిపియస్‌ను రద్దు చేసి,ఓపియస్ ను ప్రవేశపెట్టాలే తప్ప,జిపియస్ లాంటి ప్రత్యామ్నయాలను అంగీకరించే ప్రసక్తేలే దన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్బారెడ్డి, రాజగోపాల్ మండల శాఖల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు క్రిష్ణారెడ్డి, సుబ్ర మణ్యం, శ్రీనివాసులు, రఘురామిరెడ్డి, కోకన్వీనర్ వెంకటసుబ్బయ్య, మండల బాధ్యులు వెంకట రామయ్య, గురయ్య, అబ్దుల్ హుసేన్, రంగారావు, బాలచంద్ర, గురుప్రసాద్ పాల్గొన్నారు.

## వ్యాక్సినేషన్ సెంటర్ ఆకస్మిక తనిఖీ

### జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారిణి ఉషశ్రీ

కేవి.పల్లె, ఫిబ్రవరి 8 ప్రభాతవార్తః



మండలంలోని గర్నిమిట్ట ఆరోగ్య కేంద్రం పరిధిలోని సొరకాయలపేట గ్రామ పంచాయతీ మిన్నంరెడ్డిగారిపల్లె ఆరోగ్య ఉపకేంద్రం, జిల్లేళ్లమంద పీహెచ్‌సీలో గల నూతనకాల్వ ఆరోగ్య ఉపకేంద్రాలలో ప్రతి బుధవారం నిర్వ హంచే వ్యాధి నిరోధక టీకాల కార్య క్రమాన్నిజిల్లా ఇమ్యూనైజేషన్ అధికారిణి ఉషశ్రీ ఆకస్మికంగా తనిఖీచేశారు. అనంతరం కేంద్రాలలో గల లబ్దిదారుల డ్యూస్ లిస్టు, వ్యాక్సినేషన్ రికార్డులను తనికీ చేశారు. అనంతరం గర్నిమిట్ట పీహెచ్‌సీని సందర్శించి రికార్డులను తనిఖీచేశారు. కోవిడ్ వ్యాక్సిన్ వివరాలు, ప్రధానమంత్రి సురక్షిత మాతత్వ అభియాన్ కార్యక్రమంకు సంబంధించి రికార్డు లను, హైరిస్కు గర్భవతుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, బర్త్ ప్లాన్ ప్రకారం కాన్పునకు ఆసుపత్రికి తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు రేష్మ , వేణుగోపాల్‌రెడ్డి, గీతాకుమారి, నారాయణ, రమాదేవి, పురుషోత్తం, జలజ, రమణి, స్వర్ణలత, రహీనాబేగం సిబ్బంది పాల్గొన్నారు.

## వైసిపి ప్రభుత్వంలో గ్రామాభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



వైఎస్ఆర్సిపి పాలనలో పంచాయతీలు అభివృద్ధి , గ్రామాభివృద్దే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని కానపల్లి గ్రామంలో రూ.15 లక్షల గ్రామ పంచాయతి నిధులతో కల్వర్టు, కాలువల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే రాచమల్లు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ పాలనలో నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి, ప్రజలకు మౌలిక వసతుల కల్పనలో భాగంగా కానపల్లె గ్రామంలోని మదూరు కాలువపై మోరీ నిర్మాణం చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో కొత్తపల్లె పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివ చంద్రా రెడ్డి, 3వ వార్డు మెంబర్ కొనిరెడ్డి రమణా రెడ్డి, యువ నాయకుడు కొనిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, పలువురు వైసీపీ నాయకులు, కానపల్లె గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వివేకానందనగర్‌లో గడపగడపకు మన ప్రభుత్వం

ప్రొద్దుటూరు ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని వివేకానంద కాలనీ 15వ వార్డు నందు సర్పంచ్ కొనిరెడ్డి శివ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాచమల్లు ప్రజలతో మమేకమై సంక్షేమ పథకాలు అందుతున్న తీరును, కాలనీలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా వివేకానంద కాలనీలో మురుగునీటి కాలువల సమస్యలు ఎక్కువగా ఉన్నాయని ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, త్వరలో నూతన కాలువలు నిర్మించి మురుగు నీరు రోడ్లపైకి రాకుండా చూస్తామని, కాలనీలో దోమల నివారణకు సత్వర చర్యలు చేపడతామని కాలనీ ప్రజలకు ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ సానబోయిన శేఖర్ యాదవ్ పట్టణ అధ్యక్షుడు కామిశెట్టి బాబు, వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు కాకర్ల నాగ శేషారెడ్డి, రాయపు రెడ్డి, నాటకమండలి డైరెక్టర్ బండారు సూర్యానారాయణ, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి పగిడాల దస్తగిరి, సుధాకర్ మాదిగ, కంభం వెంకటేశ్వర్లు, 15వ వార్డు ఇన్చార్జి సుమంత్, యువ నాయకులు కొనిరెడ్డి హర్షవర్దన్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ గురు మోహన్, సచివాలయం సిబ్బంది, వార్డ్ వాలంటీర్లు, వైసిపి నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో బలహీన వర్గ విద్యార్థులకు అన్యాయం

పీలేరు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్తః



తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి సూచనలతో బుధవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పీలేరు నియోజకవర్గ అధ్యక్షులు అగస్తీశ్వర్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈసందర్భంగా అగస్తీశ్వర్ మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చి మూడన్నరేళ్ల కాలంలో విదేశీ విద్య పథకం పూర్తిగా నీరుగారిపోయిందని బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు తీరని అన్యాయం జరిగిందని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విదేశీ విద్యను దూరం చేసి విద్యార్థుల పాలనలో శాపం అని ఈపథకం ద్వారా కేవలం 213 మంది విద్యార్థులకు మాత్రమే లబ్ది చేకూరిందని చెప్పారు, మిగిలిన వారంతా విదేశా ల్లోనే ఆయా కళాశాలల సమీపంలోని హోటళ్లు, రెస్టారెంటులలో పార్టు టైమ్ పనులు చేసుకుంటూ చదువుకుంటున్నారని విదేశీ విద్యాపథకాన్ని నమ్ముకుని పంపిన తల్లిదండ్రులు అయోమయం పడి అష్ట కష్టాలు పడుతున్నారని ఇది ఎంత వరకు సమంజసం అన్నారు. ఇకనైనా ప్రభుత్వం కళ్లు తెరిచి విదేశీ విద్యా పథకాన్ని నిధులు కేటాయించి విదేశీ విద్యను ప్రోత్సహించాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. కార్యక్రమంలో మండల ఎస్టీ నాయకులు శ్రీనివాస్‌వర్మ, మండల ఎస్సీ సెల్ నాయకులు అశోక్‌కుమార్, రాజంపేట పార్లమెంటు కార్య నిర్వాహక కార్యదర్శి మోహన్, తెదేపా పీలేరు నియోజకవర్గం తెలుగుయువత ఆర్గనైజింగ్ సెక్రటరీ అవినాష్ రెడ్డి, తెలుగు యువత కార్యదర్శి సనావుల్లా, టీవీ రమణ, సత్యం, రాజా, రాంబాబు, రాకేష్, చెన్నయ్య, తెదేపా నాయకులు విష్ణుతేజ, సాయి, మంజు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## ఇంటింటి స్టిక్కర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### వైసీపీ యువ నాయకులు బావాజి

పీలేరు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్తః



ఈనెల 11వ తేదీ నుంచి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఫోటోఉన్న స్టిక్కర్లను ఇంటింటికి అతికించే కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని వైసీపీ యువనాయకులు వేంపల్లె బావాజీ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ వైసీపీ కాంగ్రెస్ పార్టీలో ముస్లీం నాయకులు ప్రాధాన్యతతో పాటు ఎస్టీ, ఎస్టీ బడుగు బలహీనవర్గాలకు అన్ని పదవులలో ప్రాముఖ్యత కల్పించడం వైసీపీ ధ్యేయం అని అదేవిధంగా ముఖ్యంగా యువతను ప్రోత్సహించి వారికి రాజకీయ పరంగా అత్యధిక ప్రాధాన్యత ఇస్తుండటం శుభసూచకం అని అన్నారు. ఈనెల 11వ తేదీ నుంచి రాష్ట్ర ప్రభు త్వం వలంటీర్లు, యువనాయకులచే ఇంటింటి స్టిక్కర్ కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టి ంది. ఆ కార్యక్రమాన్ని కలిసికట్టుగా వైసీపీ చేసే అభివద్ధి కార్యక్రమా లపై ప్రతి ఇంటికి వివరించడం వారి గహాలకు స్టిక్కర్లుల అతికించే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కషిచేయాలని జిల్లా పరిధిలో రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిల ఆదేశా లతో వారికి అనుగుణంగా అన్ని కార్యక్రమాలను వారి ఆదేశాలతో నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

## గురుకుల పాఠశాలను పంచాయతీరాజ్ ఎస్ఈ తనిఖీ

కలికిరి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్తః



మండల కేంద్రంలో ఉన్న జ్యోతీరావు గురుకుల బాలికల పాఠశాలను బుధవారం పంచాయతీరాజ్‌శాఖ ఎస్ఈ సురేష్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ గిరీషా ఆదేశాలు మేరకు పాఠశాలను తనిఖీచేసి పాఠశాలలోని ఎమౌళిక వసతులపై ఆరాతీశారు. అనంతరం బాలికలకు పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలపైన భోజన వసతులను పరిశీలించారు. అనంతరం ఎస్ఈ సురేష్ కుమార్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థినిల పై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. పాఠశాలలో మెనూ ప్రకారం భోజనం విద్యార్థులకు ఇవ్వాలని, విద్యార్తులకు ఎప్పటికప్పుడు వైద్యపరీక్షలు నిర్వహిస్తూ ఆరోగ్యవంతంగా ఉండేలా చూడాలని తెలిపారు. అనంతరం మర్రికుంటపల్లె పంచాయతీలో నిర్మాణాలు జరుగుతున్న సచివాలయం భవనం పనులను పరిశీ లించారు. పనులు వేగవంతం చేయాలని పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అసిస్టెంట్ల కు ఆదేశించారు. విధి నిర్వహణ పట్ల ఇంజినీరింగ్ సిబ్బంది నిర్లక్ష్యం వహించ కూడదన్నారు. కలికిరి పంచాయతీ మాదిగపల్లె లేఅవుట్‌లో ఆర్చి కోసం పంపిన ప్రతిపాదనలను ఆయన పరిశీలించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ రాజ్ డీఈ భాస్కర్, కలికిరి మండలం పీఆర్ ఇన్‌చార్జి ఏఈ అబిద్, మండల హౌసింగ్ ఇన్‌చార్జి ఏఈ వెంకటేష్, ఇంజినిరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## విదేశీ విద్యలో లబ్దిదారులను కుదించడం గర్హనీయం : టిడిపి

ప్రొద్దుటూరు ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



విదేశీ విద్యా పథకంలో లబ్దిదారులను ప్రభుత్వం కుదించడం గర్హనీయమని టిడిపి బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకర వేణుగోపాల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన టిడిపి నాయకులతో కలిసి తహసీల్దార్ నజీర్ అహ్మద్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల్లోని ప్రతిభావంతులైన విద్యార్థులు విదేశాల్లో చదువుకునేందుకు వీలుగా గత ప్రభుత్వాలు విదేశీ విద్య పథకాన్ని ప్రారంభిం చాయని, 2013లో ప్రారంభమైన పథకం నిర్విఘ్నంగా కొనసాగుతూ వచ్చిందని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం విదేశీ విద్య పథకాన్ని రద్దు చేయలేదని, కొనసా గిస్తామని తొలి దఫా అసెంబ్లీ సమావేశాల్లో పేర్కొన్నప్పటికీ గత మూడున్నర సంవత్సరాల పాటు నిలిపివేశారు. తాజాగా విదేశీ విద్య పథకాన్ని పునరుద్దరిస్తు న్నట్లు పేర్కొన్నప్పటికీ, అసంబద్ధమైన, అడ్డగోలు నిబంధనలు విధించారని విమర్శించారు. పైగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్ పేరును పతకానికి తొలగించి, ముఖ్యమంత్రి పేరు పెట్టుకోవడం ద్వారా రాజ్యాంగ నిర్మాత ను అవమానించారని వాపోయారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బి.సి. సెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకర వేణుగోపాల్, కడప పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ యస్.టి. సెల్ ప్రధాన కార్యదర్శి నాసారి లక్ష్మి నరసింహ, దేవాంగ సాధికారిక రాష్ట్ర కమిటీ సభ్యులు అంపావతిన సుబ్బు, నందమూరి యువసేవాసమితి అధ్య క్షులు గోమేధికమ్ సుదర్శన్, మహేష్, మడూరు మణి, సి.జె. వెంకట రమణ తెలుగు దేశం కార్యకర్తలు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం : టిడిపి

ప్రొద్దుటూరు ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైసిపి ప్రభుత్వ అవినీతి పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించడానికి ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహిస్తున్నామని టిడిపి ఇంచార్జి జివి ప్రవీణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక శివాజి వీధి రోడ్డులో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు అన్యాయానికి, అక్రమాలకు గురవుతుంటే చూసి తట్టుకోలేకనే లోకేశ్ 400ల రోజులు 4వేల కిలోమీటర్ల పాదయాత్ర చేయాలన్న సాహసోపేత నిర్ణయం తీసుకున్నారన్నారు. చంద్రబాబు కొంత మెత్తగా ఉంటారు లోకేశ్ మాత్రం అలా కాదని, అవినీతిపరుల తాట తీస్తారన్నారు. మూడున్నరేళ్లుగా రాష్ట్రంలో ఎవరూ సంతోషంగా లేరన్నారు. జగన్ ప్రభుత్వం పై అలుపెరగకుండా పోరాటం చేస్తున్నామని అది అంతిమ దశకు చేరుకుందన్నారు. రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో తెదేపా 160 స్థానాల్లో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి , రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ముక్తియార్, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, ప్రొద్దుటూరు రూరల్ మండల కన్వీనర్ బోడెల బాబుల రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండి విజయభాస్కర్ రెడ్డి, రాజుపాలెం మండలం కన్వీనర్ ధని రెడ్డి విశ్వనాథరెడ్డి, పల్లా అంజి బాబు, రాష్ట్ర రైతు ఉపాధ్యక్షుడు కసిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసుల యాదవ్, వెలవలి పద్మనాభరెడ్డి, మేరువ మూర్తి, కడప పార్లమెంటు అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరయ్య,లీగల్ సెల్ జిల్లా సెక్రెటరీ వినోద్ కుమార్, ప్రొద్దుటూరు నియోజకవర్గం బి సి సెల్ అధ్యక్షుడు తమ్మిశెట్టి సురేంద్ర, పట్టణ అధ్యక్షుడు తమ్మిశెట్టి శ్రీనివాసులు, ప్రొద్దుటూరు రూలర్ మండలం ఉపాధ్యక్షుడు షరీఫ్ కవి, సుర సుర శ్రీనివాసులు, 9వ వార్డు కరీముల్లా, టిడిపి నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మైనార్టీ సమస్యలను పరిష్కరిస్తాం

### జాతీయ మైనార్టీ కమిషన్ సభ్యురాలు సయ్యద్ షెహజాది

కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:



మైనార్టీ సమస్యలను పరిష్కరిస్తామని జాతీయ మైనార్టీ కమిషన్ సభ్యురా లు సయ్యద్ షెహజాది అ న్నారు. వారిని అన్ని విధా లా ఆదుకుంటామని పేర్కొ న్నారు. బీజేపీ పాలనలో మైనార్టీలకు ఉపయోగపడే కార్యక్రమాలు జరుగుతున్నా యన్నారు. మంగళవారం కడప పర్యటనకు విచ్చేశారు. రాత్రి కడప ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో బస చేశారు. బుధవారం అధికారిక కార్యక్రమాల్లో ఆమె పాల్గొ న్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి 2 గంటల వరకు మైనార్టీ సమస్యలపై వినతి పత్రాలు స్వీక రించారు. అనంతరం బీజేపీ జిల్లా నేతలతో ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో బీజేపీ కడప జిల్లా అధ్యక్షులు కర్నాటి ఎల్లారెడ్డి, బీజేపీ స్టేట్ ఎగ్జి క్యూటివ్ మెంబర్ బాలకృష్ణ యాదవ్, నాయకులు లక్ష్మణరావు, దుర్గం దస్తగిరి, అమర్‌నాథ్‌రెడ్డి, పద్మబాయి, శోభాబాయి, సమీరా భాజపా నాయకులు పాల్గొన్నారు.

## కేసీ కాలువలో వ్యక్తి గల్లంతు

దువ్వూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఎడమడక గ్రామ సమీపంలో ఉన్న కేసీ కాలువలో బుధవారం బాలకృష్ణ (37) అనే వ్యక్తిగల్లంతయ్యాడు. ఒంటిమిట్ట మండలానికి చెందిన బాలకృష్ణ భార్యా, పిల్లలతో ఎడమడక గ్రామంలో గత 5 సంవత్సరా లుగా నివసిస్తున్నాడు. బుధవారం కూలి పనులకు వెళ్లి నీరు తాగేందుకు కేసీ కాలువలో దిగగా పడిపోయాడు. వెంటనే స్థానికులు గమనించి బయటకు తీసేం దుకు విఫలయత్నం చెందారు. చీకటి పడడంతో గాలింపును నిలిపివేశారు. బాల కృష్ణకు భార్య, కుమారుడు ఉన్నట్లు సమాచారం.

## జగనన్న పాలనను గడపగడపకు తెలియ జేయాలి : ఎమ్మెల్యే

మైదుకూరు ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గడపగడపకు తెలియ జేసేలా సచివాలయ కన్వీనర్లు, గృహ సారదులు పనిచేయాలని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి అన్నారు. బుధవారం మైదుకూరు మండల కేంద్రంలోని యస్ సి సి ఆర్ కళ్యాణ మండపంలో జగనన్న సచివాలయ కన్వీనర్లకు, గృహ సారధులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పార్టీలకు అతీతంగా అందచేస్తున్న సంక్షేమ పాలనను ప్రతి గడప గడపకు నవరత్నాల పథకాల ద్వారా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందచేస్తున్నారన్నారు. ఆ సంక్షేమ పథకాలను ప్రజలందరికి వివరిం చేలా సచివాలయ కన్వీనర్లు,గృహ సారధులు పనిచేయాలన్నారు. కొత్తగా సచివా లయ పరిధిలో కన్వీనర్లు, గృహ సారధుల వ్యవస్థలను తీసుకొచ్చిన ప్రభు త్వం ప్రజలకు మరింత మేలు చేసేందుకు కార్యాచరణ చేపట్టిందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేసి వైసీపీని మరింత బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పరిశీలకులు చొప్ప యల్లారెడ్డి,మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర, మున్సిపల్ వైస్ చైర్మన్ షరీఫ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ అన్నపురెడ్డి శ్రీమన్నారాయణ రెడ్డి. మండల వైస్ చైర్మన్ రఘురాం రెడ్డి, ఏ.వి సుబ్బారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ వెన్నపూస రవీంద్రనాథ్ రెడ్డి, నియోజక వర్గం మహిళా అధ్యక్షురాలు పల్లపోతుల కిరణ్మయి పాల్గొన్నారు.

## వైకాపా పాలనలో రైతులకు ఒరిగిందేమీలేదు : జగన్‌మోహన్‌రాజు

ఒంటిమిట్ట పిబ్రవరి 8 ప్రబాతవార్త:



రాష్ట్రంలో మాయ మాటలు చెప్పి ఆదికారంలోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మేలు చేస్తామంటూ మట ఇచ్చి నేడు మాటమార్చి అన్ని విదాల రైతు లను దగా చేసిందని రాజంపేట టిడిపి నాయకుడు చమర్తి జగన్‌మోహన్ రాజు తెలిపారు. బుధవారం మండలంలోని సాలాబాద్ గ్రామ పంచాయితీలోని మల కాటిపల్లిలో ఒంటిమిట్ట చెరువు కింద గ్రామాల రైతులతో సమావేశం నిర్వ హించారు. కార్యక్రమానికి ముఖ్య ఆతిదిగా ఆయన విచ్చేశారు. ఈసందర్బంగా జగన్‌మోహన్‌రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ది కుంటుపడి రైతాంగం అప్పుల ఊబిలో కూరుకు పోయిందన్నారు. ముఖ్యంగా రైతులు పండించిన పంట కు గిట్టు బాటు ధర లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కానీ రైతేల న్యాయమైన కోరికలు తీర్చాలంటూ కోరుతున్న ప్రభుత్వం రైతులకు ఇబ్బందులు పెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కల్లుగీత కార్మికుల కార్పోరేషన్ మాజీ డైరక్టర్ కోమరా వెంకటనరసయ్య, నాయకులు లక్ష్మీనారాయణనాయుడు, చల మయ్య యాదవ్, మామిళ్ళ శ్రీహరి, మామిడి శ్రీనివాసులు, ఎల్లారెడ్డి, పుల్లా రెడ్డి, నరసింహులు,సుబాన్,రహమతుల్లా, బివిరమణ, హరినాధరెడ్డి, వినోద్‌రెడ్డి, శ్రీనివాసులు, బోగా శంకరయ్య, సురేష్‌రాజు,శివారెడ్డి, సుబ్బారెడ్డి, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## మల్లెంకొండలో భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు

### ఆలయ చైర్మెన్ గోవిందరెడ్డి

గోపవరం,ఫిబ్రవరి 8 ప్రభాతవార్త;



మల్లెంకొండలో భక్తుల సౌక ర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తూన్నట్లు మల్లెం కొండేశ్వర స్వామి ఆలయ చైర్మెన్ గోవిందరెడ్డి తెలిపారు. మం డల అదికారులతో కలిసి బుధవారం కొండ దిగువ బాగాన వసతులను పరి శీలించారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఈ నెల 18న జరగ నున్న మహాశివరాత్రి సందర్బంగా మల్లెం కొండపైన భక్తుల వసతి ఏర్పాట్ల కోసం ప్రణాళికలను సిద్దం చేసామన్నారు.అదే విధంగా కొండ కింద పార్కింగ్ లాంటి తదితర అంశాలపై అదికారులతో చర్చించారు.ఎంఎస్ఓ నాగరాజ మాట్లాడుతూ మహా శివరాత్రి పర్వదినాన భక్తులకు ఎటు వంటి ఇబ్బందులూ లేకుండా కట్టు దిట్ట మైన ఏర్పాట్లు చేస్తామన్నారు.కార్యక్రమంలో బాగంగా స్దానిక ఎంపిడిఓ కార్యలయంలో ఆయా శాఖాదికారులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐ చంద్రశేఖం్, ఎంపిడిఓ హరినారాయణ, ఆర్ఐ అమర్ నాద్‌రెడ్డి, అటవీ శాఖాధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధి చెందేది ఎన్నడో?

### రూ.130 కోట్లు నిధులు ఏమయ్యాయి? - టీడీపీ నాయకులు జనార్ధన్ రెడ్డి

బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త :



టీడీపీ 25వ వార్డు ఇన్‌ఛార్జ్ జనార్దన్ రెడ్డి

వైఎస్సార్ సీపీ పార్టీ అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలు కావస్తున్నా మున్సిపాలిటీ అభివృద్ధి మాత్రం ఆమడ దూరంలో ఉందని టీడీపీ 25వ వార్డు ఇన్‌ఛార్జ్ నాగిరెడ్డి జనార్దన్ రెడ్డి అన్నా రు. ఈ సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకులు జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధి కొరకు రూ.130 కోట్లు ప్రత్యేక నిధులు మంజూ రయ్యాయని పలు పత్రికలలో ప్రకటనలు చేసిన నాయకులు మున్సిపాలిటీ పరిధిలో ఏ వార్డులో చూసినా డ్రైనేజీ కాలువలు అధ్వాన్నంగా ఉన్నాయని, కొన్ని వార్డులలో నాయకుల ఇళ్ళ ముందు మాత్రమే సీసీ రోడ్లు వేసుకున్నారని, అను నిత్యం తిరిగే ప్రధాన రహదారులలో సీసీ రోడ్లు లేక వాహనదారులు, ప్రజలు నిరంతరం ఇబ్బందులు పడుతున్నప్పటికీ నాయకులు రూ.130 కోట్లు నిధులతో అన్ని వార్డులలో సీసీ రోడ్లు వేయడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారని వారు ఎద్దేవా చేశారు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా మున్సిపాలిటీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందన్నారు. పేరుకే రూ.130 కోట్లు మున్సిపాలిటీ అభివృద్ధికి మంజూరయ్యాయని, కానీ ఎటువంటి అభివృద్ధి జరగలేదని ఆరోపిం చారు. మున్సిపాలిటీలోని 35 వార్డులలో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.

## అతి వేగం అత్యంత ప్రమాదకరం - వాహనాల తనిఖీలో అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు

బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త :



వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు.

వాహనాలు నడిపే వాహనదారులు సీటు బెల్టు, హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం పట్టణంలోని పలు ప్రధాన రహదారులలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వాహనాలు నడిపేటపుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, మొబైల్ మాట్లాడుతూ, మద్యం సేవించి, త్రిబుల్ రైడింగ్ చేయడం వలన ప్రమాదాలకు కారణం కావచ్చున్నారు. వాహనాలు నడిపేటపుడు తమ కుటుంబాన్ని దృష్టిలో పెట్టుకొని వేగాని తగ్గించి నెమ్మదిగా వాహనాలు నడపడం వలన సురక్షితంగా గమ్యం చేరుకోగలరన్నారు. అతి వేగం అత్యంత ప్రమాదకరం అన్నారు. అలాగే గూడ్స్ ఆటో, ప్యాసింజర్ ఆటోల వారు నిబంధనలు అతిక్రమించి పరిమితికి మించి ప్రయాణికులను తరలించరాదని, పరిమితి లోపే ప్రయాణికులను ఎక్కించుకొని సురక్షితంగా గమ్యం చేర్చే విధంగా బాధ్యతగా వ్యవహరించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రతి రోజూ వాహనాల తనిఖీ చేపట్టడం జరుగుతుందన్నారు. వాహనదారులందరూ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా గమ్య స్థానాలకు చేరుకోవాలన్నారు. వాహనదారులు వాహనాలకు సంబంధించిన రికార్డులను ఎప్పటికప్పుడు సరి చేసుకుంటూ తమ వెంట ఉంచుకోవాలన్నారు. అనంతరం వాహనాల తనిఖీలో రికార్డులు సరిగా లేని వాహనదారులకు జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యోగుల జీతాలు సకాలంలో చెల్లించాలి : ఏఐటియుసి

మదనపల్లె, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :



ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు ప్రతి నెలా సక్రమంగా చెల్లించాలని, వారికి రావాల్సిన కోట్లాది రూపాయలు ప్రభుత్వం ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతోందని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులకు ప్రతినెలా జీతాలు చెల్లించడంలో జాప్యం జరుగుతోందన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులకు మూడు నెలలుగా వేతనాలు రాక కుటుంబపోషణ భారమైందన్నారు. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్ వాడీలకు గ్రాడ్యుటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు పాల్గొన్నారు.

# 20న బహుజన రాజ్యాధికార ముగింపు సభ



మదనపల్లె, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :

గతనెల 26న పాడేరు నియోజక వర్గంలో మొదలైన బహుజన రాజ్యాధికార చైతన్యయాత్ర ఈనెల 20న మదన పల్లెలో ముగియనున్నదని బిఎస్‌పి రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతం కుమార్ తెలిపారు. దీనికి సంబంధించిన కరపత్రాలను బుధవారం బిఎస్‌పి మదనపల్లె నియోజకవర్గ కమిటీతో కలిసి ఆయన ఆవిష్కరించారు. టిప్పుసుల్తాన్ గ్రౌండ్ నుంచి సాయంత్రం 4గంటలకు భారీ ర్యాలీగా వెళ్ళి మిషన్‌కాంపౌండ్‌లో సాయం త్రం 5గంటలకు బహిరంగసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈసభకు రాజ్య సభ సభ్యులు రాంజీగౌతం,రాష్ట్ర అధ్యక్షులు బి.పరంజ్యోతితో పాటు రాష్ట్ర కమిటీ పాల్గొంటారని తెలిపారు. ఈనెల 20న వచ్చే రాజ్యాధికార యాత్రలో నియోజక వర్గ బహుజన ప్రజలు, ప్రజాస్వామిక వాదులంగా ఏకతాటిపై వచ్చి ఈ ముగిం పుసభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మదనపల్లె నియోజకవర్గ అధ్యక్షులు సహదేవ, జిల్లా ఇన్‌చార్జ్ బాలాజి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పునీత్, జిల్లా సెక్రటరీ శ్రీనాథ్, హరీష్, ప్రశాంత్ పాల్గొన్నారు.

# కరాటే కుమితే విభాగంలో భాష్యం స్కూల్ విద్యార్థుల ప్రతిభ

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :



కరాటే చాంపియన్ షిప్‌లో కరాటే కుమితే బెంగుళూరులో 8వ అంతర్జాతీయ పోటీలు నిర్వహించారు. ఈపోటీల్లో మదనపల్లెకు చెందిన భాష్యం స్కూల్ విద్యార్థులు పాల్గొని ప్రతిభ చూపారు. కుమీతేలో 2వ తరగతి చదువు తున్న వి.రెడ్డికుషాల్‌రెడ్డి, 4వ తరగతి చదువుతున్న వై.యోక్షిత్ కుమార్‌రెడ్డి ప్రథమ, ఆర్.చరితేష్, వి.తన్విక్‌రెడ్డిలు ద్వితీయస్థానం సాధిం చారు. ఓవరాల్ చాంపి యన్‌షిప్‌లో రెండవ స్థానం సాధించారు. కరాటే మాస్టర్ రామచంద్ర, ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్, జోనల్ ఇన్‌చార్జ్ లక్ష్మన్, ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు.

# జగన్ ప్రభుత్వంలో విదేశీ విద్యాపథకం మోసం

## సబ్‌కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

మదనపల్లె, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :



బడుగు బలహీన వర్గాలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల్లోని ప్రతిభావంతు లైన విద్యార్థులు విదేశాల్లో చదువుకునేందుకు వీలుగా గత ప్రభుత్వాలు విదేశీ విద్యాపథకాన్ని ప్రారంభియామని, ఈ పథకం జగన్‌రెడ్డి ప్రభుత్వంలో మోసంకు గురైందని రాజంపేట పార్లమెంటు టిడిపి బిసిసెల్ అధ్యక్షులు సురేంద్రయాదవ్ వ్యక్తం చేశారు. విదేశీ విద్యాదీవెనపథకం మోసానికి గురైందంటూ నిరసిస్తె బుధ వారం సబ్‌కలెక్టర్ కార్యాలయం ముందు టిడిపి నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విదేవీ విద్యాపథకాన్ని రద్దు చేయ లేదని, కొనసాగిస్తామని తొలిదపా అసెంబ్లీ సమావేశాల్లో పేర్కొన్నప్ప టికి మూడున్నరేళ్ళ కాలంలో నిలిపివేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పఠాన్ ఖాదర్ ఖాన్, లక్ష్మన్న, విజయమ్మ, పాల్గొన్నారు.

# లోకేష్ పాదయాత్రలో పఠాన్‌ఖాదర్‌ఖాన్

మదనపల్లె, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :



మాజీ మంత్రి తెలుగుదేశంప ఆర్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం మాజీ కార్యదర్శి, టిడిపి మైనార్టీ నాయకులు పఠాన్ ఖాదర్ ఖాన్ తెలిపారు. నారాలోకేష్‌తో బుధ వారం కలసి పఠాన్‌ఖాదర్‌ఖాన్ నడిచారు. ఈ పాదయాత్రలో రాజకీయాలపై చర్చించారు. ముఖ్యంగా ముస్లింలకు జరుగుతున్న అన్యాయాలపై చర్చించారు. ఈ మూడున్నరేళ్ళ జగన్ ప్రభుత్వంలో మైనార్టీలు అన్ని విధాలుగా మోసపోయకని తిరిగి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు కావాలని ముస్లిం మైనార్టీలు కోరుకుంటున్నట్లు నారా లోకేష్‌తో పఠాన్ తెలిపారు.

# శివరాత్రి ఉత్సవాలకు పక్కాగా ఏర్పాట్లు

## - ఆర్డీవో ఆకుల వెంకటరమణ

బద్వేలు రూరల్, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త :

బద్వేలు ప్రాంతంలో ప్రముఖ క్షేత్రమైన లంకమల్లేశ్వర స్వామి శివరాత్రి ఉత్సవాలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బద్వేలు డివిజనల్ అధికారి ఆకుల వెంకటరమణ అన్ని శాఖల అధికారులను లంకమల్లేశ్వర క్షేత్రానికి పిలిపించి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 17, 18, 19 తారీఖులలో జరగబోవు శ్రీరామ లింగేశ్వర లంకమల్లేశ్వర స్వామి శివరాత్రి ఉత్సవాలను ఎటువంటి ఆటంకాలు కలగకుండా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూసే బాధ్యత అందరిపై ఉందని, త్రాగునీటి సమస్య తలెత్తకుండా నీటి ట్యాంకర్లను కూడా ఏర్పాటు చేయాలని, స్వామివారి దర్శనానికి ప్రజలకు ఎటువంటి ఆటంకం కలగకుండా చూడాలని, విద్యుత్, బస్సు సౌకర్యాలు, వన్యప్రాణుల సంరక్షణకై అటవీ శాఖ అధికారులందరూ తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. మూడు రోజుల పాటు వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని, అవసరమైతే అంబులెన్స్ సిద్దంగా ఉంటుందని, 24 గంటలు వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గుండాలలో శివరాత్రి ఉత్సవాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు సిబ్బంది కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు మధుసూదన్ రెడ్డి, ఎంపీడీవో రామకృష్ణయ్య, దేవాదాయ శాఖ ఈవో, దేవాలయ ఛైర్మెన్ శంకర్ రెడ్డి, ఆర్టీసి డిఎం శ్రీనివాసులు, పోలీసు సిబ్బంది, ఫారెస్ట్, ఆర్‌డబ్ల్యుఎస్, మెడికల్ అండ్ హెల్త్ డిఎంహెచ్‌ఓ డా॥ చంద్రహాస రెడ్డి, దేవాదాయ శాఖ సాంబయ్య, వీరబల్లి పంచాయతీ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# జర్మనీలో ప్రొద్దుటూరు చేనేత

ప్రొద్దుటూరు అర్బన్ ఫిబ్రవరి 8, ప్రభాతవార్త




స్థానిక వసంతపేటకి చెందిన కడప రామిశెట్టి జర్మనిలో ఫ్రాంక్ ఫర్ట్లో నిర్వహిస్తున్న అంబియాంట్-2023 అంతర్జాతీయ ట్రేడ్ ఫెయిర్ లో అంధ్రప్రదేశ్ నుంచి ఏకైక వ్యక్తిగా ఆయన పాల్గొన్నారు.ఈ ప్రదర్శన ఈ ఫిబ్రవరి 7 వరకు నిర్వహించారు.అంతర్జాతీయ ప్రదర్శనలో పాల్గొనేందుకు ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ (హ్యాండ్లూమ్ ఎక్స్‌పర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ )ద్వారా ఆంధ్రప్రదేశ్ నుండి ప్రొద్దుటూరు వాసి కడప రామిశెట్టి ఎంపికయ్యారని విజయవాడ చేనేత అభివృద్ధి కమీషనర్ హామీజ కుమార్ తెలిపారు.ప్రొద్దుటూరు పరిసర ప్రాంతాల్లో మగ్గాలపై నేసిన టెపియస్,డ్రస్ మెటీరియల్స్,దుపట్టాలు,గృహాలంకరణ వస్త్రాలను జర్మనీ అంతర్జాతీయ వస్త్రమేళాలో ప్రదర్శించి వ్యాపార అవకాశాలు పొందే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు.చేనేత ఉత్పత్తి దారులకు, కంపెనీలకు జాతీయ హస్తకళల పురస్కార గ్రహీతలకు కేంద్ర ప్రభుత్వం ద్వారా మార్కెటింగ్ చేయు సహాయం, శిక్షణ, ముద్ర రుణాలు, ఆధునిక మగ్గాలు, పరికరాలు సమాకురుస్తామని తెలిపారు.

# అల్లాడుపల్లె వీరభద్రస్వామి ఆలయ హుండీ ఆదాయం లెక్కింపు

చాపాడు ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



మహాశివరాత్రి ఉత్సవాలు జరిగే పుణ్యక్షేత్రాలలో అల్లాడుపల్లె శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం ప్రముఖ పుణ్యక్షేత్రం ఈ దేవస్థానం శాశ్వత హుండీ ఆదాయం. 10,40,880 రూపాయల వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కే శ్రీనివాసులు తెలిపారు. బుధవారం దేవస్థానం ఆవరణము నందు పర్యవేక్షణాధికారి, జిల్లా ఆలయ సముదాయముల కార్యనిర్వాహణాధికారి, ఏ శ్రీనివాసులు ఆధ్వర్యంలో, దేవస్థాన కమిటీ చైర్మన్ జి టి వెంకట సుబ్బారెడ్డి, రెవెన్యూ శాఖ, పోలీసు సిబ్బంది, ఆధ్వర్యంలో లెక్కింపు చేపట్టారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో నగదు తో పాటు,39 గ్రాముల, 480 మిల్లి గ్రాములు బంగారు తో పాటు , 191.699 మిల్లీగ్రాముల వెండి వచ్చినట్లు అధికారులు తెలిపారు . గతంలో 6,46,800 రాగా, గత ఏడాది సెప్టెంబర్ నుండ ఈ ఏడాది ఫిబ్రవరి అనగా నేటి వరకు 3,57,891 రూపాయలు అధికముగా వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మీకాంతమ్మ. హెడ్ కానిస్టేబుల్ శివ భాస్కర్ రెడ్డి. శేషయ్య . దేవస్థాన పాలకమండలి అర్చకులు. సిబ్బంది పాల్గొన్నారు. హుండీ ఆదాయంలో వచ్చిన నగదు, బంగారు. వెండి వస్తువులు. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ఖాతాకు జమ చేసినట్లు అధికారులు తెలిపారు.

# వైద్యానికి మించిన సేవలు లేవు : ఎమ్మెల్యే

కడప ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



కడప అత్యాధునిక పరికరాలతో గురిజాల స్కిన్ క్లినిక్ ను చర్మవ్యాధుల నిపుణులు డాక్టర్ జి పవన్ రెడ్డి కడపలో ప్రారంభించడం చాలా ఆనంద దాయకమని కమలాపురం ఎమ్మెల్యే పి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సేవకు మించిన సేవలు లేవు, వ్యాపార దృక్పదం తోనే కాకుండా మానవతాధృక్పదం తో కడప ప్రజలకు అన్ని రకముల చర్మ వ్యాధులకు సంబంధించిన చికిత్స చేసి అందరి మన్నలను పొందాలని ఆయన తెలిపారు. అనంతరం గురుజాల స్కిన్ క్లినిక్ చర్మవ్యాధి నిపుణులు డాక్టర్ జి పవన్ రెడ్డి మాట్లాడుతూ పేద మధ్య తరగతి వారికి కార్పొరేట్ స్థాయిలో చర్మ వ్యాధులు చికిత్స చేయడం జరుగుతుందన్నారు. ఫోటోథేరపి, అవాంచిత రోమాలకు శాశ్వత పరిష్కారం, మొటిమలను తొలగించుట, మచ్చలను లేజర్ ద్వారా తొలగించుట, పచ్చబొట్టు, మంగు మచ్చలను లేజర్ ద్వారా తొలగించుట, మంగు, మొటిమలకు, నల్లబడ్డ చర్మానికి కెమికల్ ఫీలింగ్, లేజర్ చికిత్స, పులిపిరి మచ్చలను తొలగించుట, తెల్ల పొడలకు శాశ్వత పరిష్కారం, వెంట్రుకలు ఒత్తుగా వచ్చుటకు, రాలిపోవుటను నివారించడానికి చికిత్స చేయబడునన్నారు. కార్యక్రమంలో ఇండస్ట్రియల్ చైర్మన్ రాజోలి వీరారెడ్డి, చెమ్ము మియ్య పేట మాజీ సర్పంచ్ పొన్నోలు రాంప్రసాద్ రెడ్డి, ప్రముఖ డాక్టర్లు, ప్రముఖ నాయకులు, బందు మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సచివాలయ సిబ్బందిపై ప్రజలు అసహనం

## మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు వెంకటరమణ

చాపాడు ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం కోసం మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రయత్నిస్తున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సచివాలయ ఉద్యోగులు క్రమ శిక్షణ లేకుండా ఇష్టాను సారంగా వి ధులకు హాజరు కావడం ప్రజలు అసహనానికి లోనవుతున్నారు. తాజాగా ఖాజీపేట సచివాలయం ఒకటిలో రెండు రోజుల నుంచి ప్రజలు వస్తున్న ఉద్యోగులు కని పించకపోవ డంతో అసహనానికి గురి కావడమే కాకుండా ఐదు రోజుల నుంచి అధికారుల కోసం తిరుగుతున్న అక్కడికి వెలితే ఇక్కడికి వెళ్ళండి అంటున్నారు తప్ప సరైన పరిష్కారం లేదని ఓ మహిళ ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ఎవరూ లేకపోవడం పరిశీలించిన మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు వెంకట రమణ సచివాలయ ఉద్యోగులు ఒక్కరు కూడా లేకపోవడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు

# 10 మంది జూదరులు అరెస్టు

కేవి.పల్లె, ఫిబ్రవరి 8 ప్రభాతవార్తః



మండలంలోని గర్నిమిట్ట పంచాయతీ చింతమాకులపల్లె సమీపంలో బుధవారం జూదం ఆడుతున్నవారిపై దాడిచేసినట్లు ఎస్సై లోకేష్ తెలిపారు. అందిన రహస్య సమాచారం మేరకు దాడిచేయగా 10మందిని అరెస్టు చేశామని పేర్కొన్నారు. వారి నుంచి రూ.22,500లు నగదు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. మండలంలో ఎక్కడైనా జూదం ఆడుతున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈదాడిలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పేదలకు భూ పంపిణీ అమలు చేయాలి

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:



జిల్లాలో అన్యాక్రాంతమైన భూములను స్వాధీనం చేసుకొని పేదలకు భూ పంపిణీ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.నాగేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఉదయం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు జి.శివకుమారి అధ్యక్షతన భూమి కోసం జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమ జిల్లాలోనే కడప జిల్లాలో ప్రభుత్వ భూములు విస్తారంగా ఉన్నాయని కానీ రాజకీయ నాయకులు పలుకుబడి కలిగిన వారు ధనవంతులు అనర్హుల చేతల్లో లక్ష ఎకరాలు పైగా అన్యాక్రాంతమైందన్నారు. వాటిని స్వాధీనం చేసుకోవడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. జిల్లాలో 5వేల ఎకరాలు హెచ్‌డీసీ కింద దళితులకు భూమి పంపిణీ చేశారు. వారికి ఎటువంటి హక్కు పత్రాలు కానీ, రైతు భరోసా ఇన్సూరెన్స్ క్రాప్‌లోన్లు వర్తించడం లేదని వెంటనే అన్ని రకాల లోన్లతో పాటు పట్టాలు, పాసు పుస్తకాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వేష్, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్, నరసయ్య, వీరయ్య, సహాయ కార్యదర్శులు గురువయ్య, సురేష్, జిల్లా కమిటీ సభ్యులు పోలయ్య, గోవిందు, రాయప్ప, రమణమ్మ పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాల డీలర్లతో సమావేశం

జమ్మలమడుగు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:



ముద్దనూరు మండలంలోని ఎరువులు పురుగు మందులు, విత్త నాల డీలర్ల యజమానులతో బుధవారం సమావేశమైనట్లు మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లందరూ రిజిస్టర్ల ప్రతీ రోజు అప్‌డేట్ చేసుకోవాలన్నారు. దుకాణంలోని గోడౌన్‌లో నిల్వ ఉన్న వివరాలకు సరిపోవాలని సూచించారు. దుకాణంలో లైసెన్స్ కనపడే విధంగా అతికించుకోవాలని తెలిపారు. రైతులకు విక్రయించే మందులకు రసీదు తప్పని సరిగా ఇవ్వాలన్నారు. నాణ్యమైన మందులు, విత్తనాలు, ఎరువులు విక్రయించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎరువులు, పురుగు మందులు దుకాణాదారుల యజమానులు పాల్గొన్నారు.

# మోడల్ పరీక్షను జయప్రదం చేయండి : ఎస్ఎఫ్ఐ

జమ్మలమడుగు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:



భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) కడప జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఎంఎల్‌సీ లక్ష్మణరావు పర్యవేక్షణలో పదో తరగతి విద్యార్తులకు నిర్వహించనున్నట్లు ప్రజ్ఞా వికాసం పరీక్షను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎ.వినయ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూ విద్యార్థులకు చదువుల్లో కూడా ముం దుండాలని కోరుకుంటూ ఎస్ఎఫ్ఐ, యూటీఎఫ్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ప్రముఖ విద్యావేత్త ఎంఎల్‌సీ కేఎస్ లక్ష్మణ్‌రావు పర్యవేక్షణలో పదో తరగతి విద్యార్థులకు ప్రజా వికాసం మోడల్ పరీక్షను ఫిబ్రవరి 20న జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నాని వారు తెలిపారు. వంద మార్కుల ప్రశ్నపత్రంలో అన్ని సబ్జెక్టులకు సంబంధించిన ప్రశ్నలు ఉంటాయని తెలిపారు. ఈ పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు ఉంటుందన్నారు. జిల్లా వ్యాప్తంగా అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొని ఈ పరీక్ష విజయవంతం చేయాలని సూచించా రు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ సుభాన్, సుదర్శన్, ఇమాం, మోహన్ పాల్లొన్నారు.

# ఇక కడప హరిత నగరం

కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:



కడపలోని డివైడర్ల మధ్యలో, రోడ్డుకు ఇరువైపులా వివిధ రకాలైన మొక్కలు నాటి హరిత నగరంగా తీర్చి దిద్దాలనే లక్ష్యంగా పెట్టుకున్నట్లు హార్టికల్చరల్ అసిస్టెంట్ డైరెక్టర్ అనిల్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం కడప నగరపాలక సంస్థలో అనిల్‌కుమార్ మాట్లాడుతూ 2.5 కి.మీల మేర విమానాశ్రయం రోడ్డులో టర్మిలేనియా 430 మొక్కలు నాటినట్లు తెలిపారు. కడపలో వైవీయూ వెళ్లే మార్గం లోని బైపాస్ సర్కిల్ నుంచి రాయచోటి రోడ్డులోని వైఎస్ఆర్ సర్కిల్ వరకు 4 కి.మీ మేర 12 వందల బహునియా మొక్కలు నాటామన్నారు. స్టేర్కొలియా 710, నిద్ర గన్నేరు వంటి మొక్కలు నాటినట్లు తెలిపారు. అలాగే నెహ్రూ పార్క్, ఎన్జీవో కాలనీ, ఎన్టీఆర్ రోడ్డు, డివైడర్ల మధ్యలో మొక్కలు నాటుతున్నామన్నారు. రాజీవ్ పార్క్‌లో రాయల్ ఫామ్ మొక్కలను నాటు తున్నట్లు వెల్లడించారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి కింద పార్కు ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

# వ్యాక్సినేషన్ సెంటర్ ఆకస్మిక తనిఖీ

## జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారిణి ఉషశ్రీ

కేవి.పల్లె, ఫిబ్రవరి 8 ప్రభాతవార్తః



మండలంలోని గర్నిమిట్ట ఆరోగ్య కేంద్రం పరిధిలోని సొరకాయలపేట గ్రామ పంచాయతీ మిన్నంరెడ్డిగారిపల్లె ఆరోగ్య ఉపకేంద్రం, జిల్లేళ్లమంద పీహెచ్‌సీలో గల నూతనకాల్వ ఆరోగ్య ఉపకేంద్రాలలో ప్రతి బుధవారం నిర్వహించే వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్నిజిల్లా ఇమ్యూనైజేషన్ అధికారిణి ఉషశ్రీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం కేంద్రాలలో గల లబ్దిదారుల డ్యూస్‌లిస్టు, వ్యాక్సినేషన్ రికార్డులను తనికీ చేశారు. అనంతరం గర్నిమిట్ట పీహెచ్‌సీని సందర్శించి రికార్డులను తనిఖీచేశారు. కోవిడ్ వ్యాక్సిన్ వివరాలు, ప్రధానమంత్రి సురక్షిత మాతత్వ అభియాన్ కార్యక్రమంకు సంబంధించి రికార్డులను, హైరిస్కు గర్భవతుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, బర్త్ ప్లాన్ ప్రకారం కాన్పునకు ఆసుపత్రికి తరలించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యురాలు రేష్మ , వేణుగోపాల్‌రెడ్డి, గీతాకుమారి, నారాయణ, రమాదేవి, పురుషోత్తం, జలజ, రమణి, స్వర్ణలత, రహీనాబేగం సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరు నుండి తిరుమలకు పాదయాత్ర

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



400 మంది బాలాజీ భక్తులతో ప్రొద్దు టూరు నుండి తిరుమలకు నేటి నుండి 15వ తేదీ వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నామని నిర్వాహకులు వంగల నారాయణ రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక పోసిన కాంపౌండ్‌లోని ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాల రెడ్డి ఆధ్వర్యంలో తన అధ్యక్షతన, ప్రొద్దుటూరు నుంచి తిరుమలకు ఆధ్యాత్మిక పాద యాత్ర చేపట్టామని, ఈ పాదయాత్ర గురు వారం ఉదయం 7:30 నిమిషాలకు టీటీడీ కల్యాణ మండపం నుండి ప్రారం భం కానున్నదని వివరించారు. పాదయాత్ర 9వ తేదీ నుండి 15 వరకు సాగు తుందని, మైదుకూరు, ఖాజీపేట, కడప, రాజంపేట మీదుగా రైల్వే కోడూరు చేరుకొని కుక్కల దొడ్డి నుండి అన్నమయ్య కాలిబాట ద్వారా తిరుమల చేరుకొని శ్రీ వెంక టేశ్వర స్వామి దర్శన టికెట్లు కూడా తానే కల్పిస్తూ అందరికీ దర్శినబాగ్యం కల్పించి తిరిగి ప్రొద్దుటూరుకు చేరనున్నట్లు తెలిపారు. పాదయాత్రలో పాల్గొనే భక్తులకు భోజన సదుపాయాలను తానే స్వయంగా తన పర్యవేక్షణలోనే చూస్తు న్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కొర్రపాడు రామచంద్రారెడ్డి, రసూల్ గౌస్ పాల్గొన్నారు.

# హజ్‌హౌస్‌ను పునరుద్దరించండి

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:



కడప నగరంలోని రోడ్డు, భవనాల అతిథి గృహంలో జాతీయ మైనార్టీ కమిషన్ సభ్యులు సయ్యద్ షెహజాదిని మర్యాద పూర్వకంగా తెదేపా నగర అధ్యక్షులు సానపురెడ్డి శివకొండారెడ్డి, నగర తెదేపా ప్రధాన కార్యదర్శి జలతోటి జయ కుమార్, మైనార్టీ సెల్ నగర అధ్యక్షులు షేక్ ఇమ్రాన్ కలిసి శాలువా, బొకేతో సన్మానించి ఆమెకు వినతి పత్రం ఇచ్చారు. అనంతరం సానపురెడ్డి శివ కొండారెడ్డి మాట్లాడుతూ మైనార్టీల పట్ల వైసీపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని మైనార్టీల ఆస్తులను కాపాడడంలో ప్రభుత్వం విఫలవమైందన్నారు. ఇందుకు హజరత్ రహీబ్‌షావలీ దర్గా ఆస్తులే ఒక ఉదాహరణ అన్నారు. జగన్ ప్రభుత్వంలో శిథిలావస్థలో చేరిన హజ్‌హౌస్ తిరిగి పునరుద్దరించాలని జాతీయ మైనార్టీ కమి షన్ సభ్యులు సయ్యద్ షాహజాదిఎని కోరారు. కార్యక్రమంలో తెదేపా నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, పార్లమెంటు బీసీ సెల్ నాయకులు నాదెండ్ల దస్తగిరి, డివిజన్ ఇన్‌ఛార్జి గౌస్‌పీర్, ఖాజాపీర్, షబ్బీర్ ఉన్నారు.

# మైనార్టీల సమస్యలు పరిష్కరించాలని వినతి

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:



కడపకు విచ్చేసిన జాతీయ మైనార్టీ కమిషన్ గౌరవ సభ్యురాలు సయ్యద్ షెహజాదిని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో మంగళవారం సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ కలిసి ఆమెకు మైనార్టీల సమ స్యలను పరిష్కరించాలని వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో పలువురు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గం

## - సీనియర్ సివిల్ జడ్జీ కవిత

కడప లీగల్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:



లోక్ అదాలత్‌లో రాజీ మార్గంలో కేసులు పరిష్కరించుకోవడమే రాజ మార్గమని సీనియర్ సివిల్ జడ్జీ శ్రీమతి ఎస్.కవిత అన్నారు. ఆమె మంగళవారం చెన్నూరు మండలంలోని ముండ్లపల్లె ఎంపీపీ పాఠశాల ఓబులంపల్లెలో న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జీ మాట్లాడుతూ ముందస్తు అరెస్టు రిమాండ్ దశలో న్యాయ సేవల లభ్యత, టెలీ లా, టెలీలా యాప్ ద్వారా కేసులు రిజిస్టర్, న్యాయ సహాయం, రక్షణ సలహా వ్యవస్థ, లోక్ అదాలత్, ప్రామిసరీ నోటు, గృహ హింస చట్టం, సివిల్ కేసులు, ఉచిత సహాయం అంశాలను వివరించారు. పైరెండు కార్యక్రమాలలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మనోహర్, న్యాయవాది చంద్రకాంతమ్మ, ఎంపీపీ స్కూలు హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, పారా లీగల్ వాలంటరీ అరుణకుమారిపాల్గొన్నారు.

# నాటుసారా స్వాధీనం- వ్యక్తి అరెస్టు

పీలేరు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్తః



స్థానిక ఎస్ఈబీ సీఐ గురుప్రసాద్‌కు అందిన రహస్య సమాచారం మేరకు రేగళ్ల పంచాయతీ బోయపల్లె గ్రామం కు పోవు క్రాస్ రోడ్డు నందు దాడులు నిర్వహిం చగా బోయపల్లెకు చెందిన వెంకటరమణ అతని వద్ద 05 లీటర్ల నాటుసారా కలిగి ఉండగా అరెస్టుచేసి కేసు నమోదుచేసి రిమాండుకు తరలించినట్లు సీఐ తెలిపారు. ఈదాడిలో పీసీలు రాఘవయ్య, యోగానంద, సుధాకర్, నరేష్ , గంగాభవానిలు పాల్గొన్నారు.

## అసాంఘిక వ్యవహారాలపై అవగాహన

దువ్వూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:



సమాజంలో మహిళలపై జరిగే అసాంఘిక కార్యక్రమాలపై స్థానిక కస్తూర్బా హైస్కూలు నందు ఎస్సై రాఘవేంద్రరెడ్డి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కస్తూర్బా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ఎన్నో సౌకర్యాలు కల్పిస్తోందని వాటిని సద్వినియోగం చేసుకొని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. అలాగే భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు పొందాలన్నారు. మహిళల పట్ల అసాంఘిక కార్యకలాపాలు, ఈవ్‌టీజింగ్, వేధింపులు తదితర వాటిని వివరించారు. ఏవైనా సమస్యలుంటే గ్రామ సచివాలయ పరిధిలో మహిళా పోలీసులు ఉన్నారని వారు అప్పుడప్పుడు పాఠశాలకు వస్తారని వారికి అన్ని సమస్యలు తెలపవచ్చన్నారు. అలాగే దిశ యాప్ గురించి వివరించారు. ఏదైనా ప్రమాద సంఘటన జరిగితే వెంటనే దిశ యాప్‌ను వినియోగించుకుంటే 10 నిమిషాల్లో పోలీసు శాఖ అక్కడ ఉండి ఆ సంఘటనను నివారిస్తుందన్నారు. కార్యక్రమంలో కస్తూర్బా ప్రిన్సిపల్ మల్లేశ్వరి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పక్కాగృహాల బిల్లులు మంజూరు చేయాలి

వేంపల్లె, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :



గత టీడీపీ ప్రభుత్వ హయాంలోపేద ప్రజల కోసం నిర్మితమైన గృహాల బిల్లులు చెల్లించకుండా వైకాపా ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తోందని టీడీపీ మైనార్టి కార్పొరేషన్ మాజీ డైరెక్టరు మహమ్మద్ షబ్బీర్, కడప పార్లమెంట్ ఉపాధ్యక్షుడు జగన్నాథరెడ్డిలు ధ్వజమెత్తారు. బుధవారం స్థానిక మహమ్మద్ షబ్బీర్ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో ఎన్టీఆర్ గృహకల్ప పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని లక్షల మందికి గృహాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. 2018-19 ఏడాది మధ్య దాదాపు 80వేల మందికి గృహాలు మంజూరు కాగా పేద ప్రజలు అప్పులు చేసి గృహాలు నిర్మించుకున్నట్లు తెలిపారు. అయితే 2019 ఏడాదిలో వైకాపా ప్రభుత్వం వచ్చాక ఆ గృహాలకు సంబంధించిన బిల్లులను మంజూరు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. అలాగే పులివెందుల నియోజకవర్గంలో కూడా దాదాపు గృహాలు నిర్మించుకుని వాటి బిల్లుల కోసం పేద ప్రజలు వేచి చూడాల్సి వస్తోందని తీవ్ర మనోవేదనకు గురై ఉన్నారని, వడ్డీలు చెల్లించలేని, దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నట్లు వారు వివరించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి శ్రద్ధ చూపి గత టీడీపీ ప్రభుత్వ హయాంలో నిర్మించిన గృహాలకు సంబంధించిన బిల్లులను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కృష్ణారెడ్డి, తిప్పారెడ్డి, పి.వి.రమణ, అల్లాబకాష్, నాగభూషణం, దొంతు సుమన్, ఇలియాస్, మహబూబ్ షరీఫ్, శివయ్య, హబీబ్, తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్‌లో సత్తా చాటిన విద్యార్థి ప్రశాంత్

పులివెందుల రూరల్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :



ఇటీవల విడుదలైన జేఈఈ మెయిన్ ఫలితాలలో 99.95శాతం మార్కులతో సింహాద్రిపురం మండలం కాంబల్లెకు చెందిన ఎం.ప్రశాంత్‌కుమార్‌రెడ్డి సత్తా చాటాడు. ఈ సందర్భంగా పులివెందులలోని శ్రీచైతన్య హైస్కూల్ యాజమాన్యం ప్రతిభ కనపరిచిన విద్యార్థి ప్రశాంత్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య పాఠశాల ఏజీఎం రమణయ్య, ప్రిన్సిపల్ వందనలు మాట్లాడుతూ ప్రతిభకు మార్కులు మాత్రమే ప్రామాణికం కాదని, వారి ప్రతిభ కూడా ముఖ్యమేనని చెప్పారు. రెండు తెలుగు రాష్ట్రాలలో జేఈఈ మెయిన్స్‌లో అత్యధికంగా విద్యార్థులు పర్సెంటేజ్ సాధించిన విద్యా సంస్థగా శ్రీచైతన్య విద్యా సంస్థలు నిలిచాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ కోఆర్డినేటరు మురళీధర్, పాఠశాల డీన్ శివకుమార్ ప్రైమరీ ఇన్‌ఛార్జి విజేత, ప్రీ ప్రైమరీ ఇన్‌ఛార్జి అంజన, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్

రాయచోటి.ఫిబ్రవరి08 ప్రభాతవార్త



రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ సిహెచ్.విజయ ప్రతాన్‌రెడ్డి జిల్లాలోని రెండు రోజులు పర్యటించి బుదవారం జిల్లా కలెక్టర్ గిరీషీ పిఎస్‌కు పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ సిహెచ్.విజయప్రతాప్‌రెడ్డి జిల్లాలో గత రెండు రోజులుగా వివిధ మండలాలలోని చౌకదుకాణాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఎంఎల్‌ఎస్ పాయింట్స్, వసతి గృహాలను విజిట్ చేసి అక్కడ గుర్తించిన చిన్న చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా అధికారులను సూచించడం జరిగిందని ఆయన జిల్లా కలెక్టర్‌కు తెలిపారు.

## పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారులు

దువ్వూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి నంద్యాలలోని ఎన్‌జీ రంగా వ్యవసాయ ప్రదర్శనా క్షేత్రంలో బుధవారం ప్రదర్శన క్షేత్రంలో వ్యవసాయాధికారులు పండింటే పంటలు పరిశీలించారు. పత్తి, వరి, జొన్న, మొక్కజొన్న వంటి పంటలను ఆయన పరిశీలించి సాగు చేసే విధానం, ఎరువుల వాడకం వంటి వివరాలను అధికారుల ద్వారా తెలుసుకున్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలతో ఆయన మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించేలా రైతులకు అవగాహన కల్పించాలని ఆ విధంగా శాస్త్రవేత్తలు కృషి చేయాలన్నారు. ఆయన వెంట దువ్వూరుకు చెందిన బాబు, శంకర్‌రెడ్డి, వ్యవసాయ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

## వాలంటీర్లకు ఎంపిక పత్రాలు అందజేత

పులివెందుల రూరల్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా నియమితులైన వాలంటీర్లకు బుధవారం ఎంపిక పత్రాలు అందించారు. మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, చైర్మన్ వరప్రసాద్‌ల చేతులమీదుగా వాలంటీర్లకు ఎంపిక పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో కమీషనరు నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపికి పట్టుకొమ్మలు తెలుగు యువత

గాలివీడు.ఫిబ్రవరి08 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీకి తెలుగు యువత పట్టుకొమ్మలాంటి వారని, పార్టీ పటిష్టతకు ఎనలేనికృషి చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే రాయచోటి నియోజవకర్గ టిడిపి ఇన్‌చార్జ్ ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి టిటిడి పాలకమండలి మాజీ సభ్యులు ప్రసాద్ బాబు పేర్కొన్నారు. బుధవారం గాలివీడు మండల కేంద్రంలో తెలుగుయువత నాయకుడు అంజి ఏర్పాటు చేసిన స్వీట్ హోమ్‌ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత స్వశక్తితో పైకి రావడం ఎంతో ఆనందించదగ విషయమని కొనియాడారు. యువత అనుకుంటే సాధించలేనిది అంటూ ఏది ఉండదని ఆకాంక్షించారు. ప్రజా సమస్యలపైన తెలుగుయువత నిరంతరం పోరాటం చేస్తున్నదని ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు చేరవేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ మండల అద్యక్షుడు వెంకటనారాయణరెడ్డి, మాజీ మార్కెట్ కమిటి ఉపాద్యక్షులు లక్ష్మయ్య, సర్పంచ్ పార్ధసారధిరెడ్డి, మాజీ వైస్ ఎంపిపి మోపూరి రమణయ్య, మాజీ సర్పంచ్‌లు మహమ్మద్‌రియాజ్, చిన్నపరెడ్డి, భద్ర ప్పనాయుడు, మాజీ వర్క్స్ బోర్డ్ నంబర్ మహబూబ్ బాషా, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

రాయచోటి.ఫిబ్రవరి08 ప్రభాతవార్త



ప్రజా సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. బుదవారం రాయచోటి పట్టణం చెన్నముక్కపల్లి పంచాయతీలో రాష్టానికి ఇదేమి కర్మ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార పార్టీలో ఉండే నాయకులు వారి ఆస్తులు పెంచుకోవడం వారికి కావలసిన అన్ని రకాల సౌకర్యాలు కల్పించుకోవడం ప్రజా సమస్యలు గాలికొదిలారని ఆరోపించారు. రాష్ట్రంలో ఎక్కడ అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదని పనులు చేయడానికి కూడా కాంట్రాక్టర్లు ఎవరు ముందుకు రాలేదని ఆయన అన్నారు. నిత్యావసర ధరలు, పెంచి పేద ప్రజలు ఉసురు రాష్ట్ర ప్రభుతా ్వనికి కొట్టుకున్నదన్నారు. ఎక్కడికెళ్లినా ప్రజలు ఈ ప్రభుత్వం ఎప్పుడు కాలగర్భంలో కలిసిపోతుందో అని ఆవేశంతో మాట్లాడుతున్నట్లు చెప్పారు. వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తుందని ఆయన జోష్యం చెప్పారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రూరల్ అద్యక్షులు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి, రాయచోటి పట్టణ అద్యక్షులుబోనమల ఖాదర్‌వలి, కార్యకర్తలు అభిమానులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## విదేశీ ఉద్యోగాల అన్వేషణకు అవగాహన సదస్సులు దోహదపడతాయి

రాయచోటి.ఫిబ్రవరి08 ప్రభాతవార్త



ఇంజనీరింగ్ విద్యార్థులకు విదేశాలలో విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాలు రూపకల్పనకు అవగాహన సదస్సులు ఎంతగానో దోహదపడతాయని శ్రీవెన్నీ టెక్నాలజీస్, కేకే ఓవర్సీస్ సంస్థలు ప్రతినిధులు దుర్గ మల్లికార్జున, వై.కిరణ్‌కుమార్‌రెడ్డిలు విద్యార్థులకు సూచించారు. బుధవారంనాడు విదేశీ విద్య, ఉద్యోగ ఉపాధి అవకాశాలపై ఇంజనీరింగ్ విద్యార్థిని విద్యార్థుల కోసం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్ల విద్యార్థిని విద్యార్థుల కోసం జిఆర్‌ఈ టోఫెల్, ఐఇఎల్టీఎస్ వంటి పరీక్షలు కోసం శిక్షణ గైడెన్స్ మరియు వీసా పొందడం వంటి సందేహాలను విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.సుధాకర్‌రెడ్డి, ప్రిన్సిపల్ డా.వి.బాలాజి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

రామాపురం.ఫిబ్రవరి08 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిజిపి శంకర్ ప్రతాప్ బాబ్జి ఆదేశాల మేరకు కడప రీజనల్ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి ఉమామహేశ్వరరావ్ ఆద్వర్యంలో బుధవారం రామాపురం ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని కడప విజిలెన్స్ అధికారి ఇన్స్పెక్టర్ రామక్రిష్ణ అగ్రికల్చర్ ఆఫీసర్ బాలగంగాధర్ రెడ్డి, జిసి గంగిరెడ్డి, సి.రమేష్‌లు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ రికార్డులను హాస్పిటల్‌లో లభించే సౌకర్యాలు సేవలు సిబ్బంది వివరాలు మందుల నిలువలు వినియోగం ఆసుపత్రి సిబ్బంది పనితీరు గురించి తనిఖీ చేసి వివరాలు సేకరించినట్లు విజిలెన్స్ అధికారి రామక్రిష్ణ అన్నారు. తనిఖీలు విషయాలను నివేదిక రూపంలో ఉన్నతాధికారులకు తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అధికారులు ప్రాధమిక ఆరోగ్య వైద్య డాక్టర్‌లు జి.విజయ్‌కుమార్, డా.కె.వినోద్‌కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికలలో వైసిపి ప్రభుత్వాన్ని బుద్ది చెప్పండి

సంబేపల్లి.ఫిబ్రవరి08 ప్రభాతవార్త



వచ్చే 2024 ఎన్నికలలో వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పండి అని టిడిపి మండల అద్యక్షులు చిన్న రెడ్డెయ్య యాదవ్ అన్నారు. బుదవారం రాయచోటి నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధిలోని రెడ్డివారిపల్లిలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి ప్రభుత్వంలో ప్రజలు విసిగిపోయారని వచ్చే 2024 ఎన్నికలలో వైసిపి ప్రభుత్వాన్ని గద్దించి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిని చేయాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించిన ఫైర్ ఆఫీసర్

రాయచోటి టౌన్.ఫిబ్రవరి08 ప్రభాతవార్త



విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించిన అగ్నిమాపక అధికారి వెంకట్రామిరెడ్డి రాయచోటి పట్టణం బోస్ నగర్‌లోని నారాయణ పాఠశాలలో బుధవారం అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు వారి సిబ్బందితో కలిసి ప్రత్యంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదం సంభవించినప్పుడు ఇంట్లో గ్యాస్ సిలిండర్ లీక్ అయ్యి మంటలు వ్యాపించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రమాదంలో గాయపడిన వాళ్లకు మొదట ఎలాంటి చికిత్స అందించాలి, నీళ్లలో పడ్డ వ్యక్తులను ఎలా రక్షించాలి అనే దానిపై విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం పాఠశాల ఏజిఎం చెన్నకేశరాజు ప్రిన్సిపల్ ఖాదర్‌వలి అగ్నిమాపక అధికారికి, వారి సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ శంకర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ సుగుణవేణి, నందిని, డీన్ యువరాజ్, ఏవో నరసింహులు, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలే కాదు...ఉపాదిని ఎంచుకోవాలి

ఎమ్మెల్యే కొరముట్ల, ఎపిస్కిల్‌డెవలప్‌మెంట్ ఛైర్మన్ అజయ్‌రెడ్డి

రైల్వేకోడూరు రూరల్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



సమాజంలోని నిరుద్యోగులు ఉద్యోగాలనే కాదు... ఉపాదిని కూడా ఎంచుకోవాలని రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ ఛైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డిలు అన్నారు. బుధవారం మండలంలోని కె.బుడుగుంటపల్లె ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక శిక్షణ శిబిరాన్ని వీరిరువురు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలోని నిరుద్యోగులు ఉద్యోగులపైనే కాకుండా ఉపాదిపైన కూడ వారి అడుగుజాడలు వేయాలని, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల కోసం చేస్తున్న ఇటువంటి ఉపాది కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరుద్యోగుల కోసం పలు రకాల కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారని ఇప్పటికే ఎన్నో ఉపాది సంబంధిత కార్యక్రమాలను చేశారన్నారు. కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా రైతు సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, కోడూరు ఉప మండలాధ్యక్షుడు రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి, బుడుగుంటపల్లె సర్పంచ్ దార్ల చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ బత్తిన గంగయ్యయాదవ్‌తో పాటు సర్పంచ్‌లు నాయిని హరిక్రిష్ణారెడ్డి, గోపి, సుబ్బరామరాజు, సుదర్శన్‌రాజుతో పాటు బుడుగుంటపల్లె ప్రభుత్వ కళాకారులకు చెందిన అధ్యాపకబృందం పాల్గొన్నారు.

## ఉపాది కూలీల శాతం పెంచాలి

రాష్ట్ర డైరెక్టర్ చిన్నతాతయ్య

రైల్వేకోడూరు రూరల్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



రైల్వేకోడూరు మండలంలో మహాత్మాగాంధీ ఉపాదిహామీ పథకం 100 రోజులను ఏర్పాటు చేయాలని, దీనిపై సంబంధిత అధికారులు శ్రద్ధతో పనిచేయాలని ఆయన అన్నారు. ముఖ్యంగా ప్రతి ఒక్క కూలీలను వారి పనుల పట్ల శ్రద్ధ వహించేవిధంగా వారికి భద్రత కల్పించేందుకు కూడ సిబ్బంది పనిచేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నదని, 100 రోజుల పనిని వేగవంతంగా కూలీల శాతం పెంచి అందరికి ఉపాదిని చూపించాలని అన్నారు. అదేవిధంగా ప్రతిఒక్క కూలీని, పనితీరును ప్రత్యక్షంగా అడిగారు. ఎన్ని గంటలకు వస్తారని, ఎన్ని గంటలకు వెళతారని, అందులో కూలీలకు ఏమైనా తాగునీటి వసతిని, తదితర ఉపాదిని ఏమన్నా కల్పిస్తారా లేదా అని చిన్నతాతయ్య అడుగగా 5 నెలలుగా తమకు కూలీ నగదు పడలేదని వారు అడుగ్గా ఐదు రోజుల్లో పూర్తిస్థాయిలో నగదును జమ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పిడి మద్దిలేటి, ఎపిడిలు ప్రతాప్, వర్మ, రైల్వేకోడూరు ఎపిఒ కోటపాటి ఉమామహేశ్వర్‌రావు తదితరులు పాల్గొనగా కూలీల పనితీరును చూసి ఎపిఒను అభినందించారు.

## అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

అగ్నిమాపకదళ అధికారి శివశంకర్‌రెడ్డి

రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు అప్రమత్తంగా ఉండి ప్రమాదాన్ని నివారించేందుకు కనీస అవగాహన కలిగి ఉంటే ప్రమాదాన్ని నివారించవచ్చునని రాజంపేట అగ్నిమాపకదళ అధికారి శివశంకర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాజు హైస్కూల్లో అగ్ని ప్రమాదాల నివారణకు విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విపత్తులు సంభవించినప్పుడు ఎలా వ్యవహరించాలో ప్రాక్టికల్‌గా ప్రదర్శనలు ఇచ్చారు. గ్యాస్ సిలిండర్‌లో మంటలు వచ్చినప్పుడు ఎలా ఆర్పాలో విద్యార్థులకు సూచించారు. ఇంకా పలు కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎం.రఘురామరాజు, అగ్నిమాపకదళ ఎల్‌ఎఫ్ సత్యరాజు, సుబ్రమణ్యం, డిఒపి నాగూర్‌బాషా, ఎఫ్‌ఎం సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి కళ్యాణ మండపం నూతనకార్యవర్గ కమిటీ ప్రమాణస్వీకారం

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త :



గాంధీరోడ్డులోని పద్మశాలీ కళ్యాణ మండపం కమిటీ నందు, సంఘ బైలాస్ ప్రకారం పరిపాలనా సౌలభ్యం కొరకు 29 తేదీ ఆదివారం రోజున అత్యవసర సర్వసభ్య సమావేశం నందు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం సాయంత్రం పద్మశాలీ కళ్యాణ మండపం కమిటీ కార్యాలయం నందు జరిగిన సమావేశం నందు అధ్యక్షులుగా అవ్వారు తాండవకృష్ణ, పద్మశాలీ కళ్యాణ మండపం అడ్మిన్స్ట్రేషన్ కొరకు ఈ క్రింది సభ్యులకు పదవులు కేటాయించుచూ ఎన్నుకోవడం జరిగినది. అధ్యక్షులుగా అవ్వారు తాండవకృష్ణ, ఉపాధ్యక్షులు జింకా లక్ష్మి నారాయణ, ప్రధాన కార్యదర్శి, నాగమల్ల శంకర్, సహాయ కార్యదర్శి నాగమల్ల విశ్వప్రసాద్, కోశాధికారి శీపాల బాల శివయ్య, సభ్యులు పోలంకి వరదరాజులు, నందం సీతారామయ్య బొర్రా రామాంజనేయులు, జింకా జయప్రకాష్, నాగమల్ల సూర్యప్రకాష్, వద్ది నరసింహులు, వద్ది బాలుడు,మేర్వ లక్ష్మి,నరసింహ ప్రసాద్ ఎన్నికయ్యారు.

## అచ్చెన్నాయుడును కలిసిన లక్ష్మిరెడ్డి

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:



తెదేపా నాయకుడు జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆలంఖాన్‌పల్లెకు చెందిన జి.లక్ష్మిరెడ్డి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడును కలిశారు. ఆయన బుధవారం తెదేపా రాష్ట్ర కార్యాలయంలోని కొందరు ముఖ్యులతో కలిశారు. కడప తెదేపా టికెట్ రేసులో ఉన్న కార్పొరేటర్ ఉమాదేవి మామ లక్ష్మిరెడ్డి రాష్ట్ర కారాయ్యలయంలోని కొందరు ముఖ్యులతో అచ్చెన్నాయుడుతోనూ కలవడం పట్ల పలు ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి. పార్టీ గత ఎన్నికల ఫలితాలు చూస్తే 54 వేల డెఫ్‌సీట్‌తో ఉందది. దీన్ని అధిక మించడానికి ఎలాంటి ప్రయత్నాలు చేయాలో, కడపలో ఎలాంటి వ్యూహాలతో ముందుకెళ్తే తెదేపాకు పూర్వ వైభవం లభిస్తుందిన అన్న పలు అంశాలపై చర్చకు వచ్చినట్లు సమాచారం.

## అమ్మవారిశాల కమిటీ మాజీ ట్రెజరర్‌కు ఘన సన్మానం

బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త :



మంచి తనానికి మారుపేరుగా నిలిచి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి దాతృత్వాన్ని చాటిన అమ్మవారిశాల కమిటీ మాజీ ట్రెజరర్ మరియు శ్రీ పాండురంగా ఫ్లోర్ అండ్ రైస్ మిల్ యజమాని భూపాలం నాగరాజ, సతీమణి విజయలక్ష్మీ దంపతులను బుధవారం ఆర్యవైశ్య వర్తక సంఘం మాజీ అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు, మాజీ సెక్రటరి ఉరిమి శ్రీనివాసులు, మాజీ కమిటీ మెంబర్ మరియు వైసీపీ నాయకులు దిండుకుర్తి సుబ్బరాయుడు, మాజీ కమిటీ మెంబర్లు బెస్తమల్ల సునీల్ కుమార్, చెక్కా సుధాకర్, సి.వి.నాగేశ్వరరావు, వడ్లపూటి నాగభూషణంతో పాటు పలువురు భూపాలం నాగరాజా దంపతులను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం మాజీ అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు మాట్లాడుతూ నిరుపేద ఆర్యవైశ్యులకు, పలు ఆలయాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేసి ప్రజల ఆదరాభిమానాలు పొందిన భూపాలం నాగరాజా వారి సేవలు ఎంతో అభినందనీయం అన్నారు. రాబోవు రోజులలో కూడా నిరుపేద ప్రజలకు చేయూతనిచ్చే లక్ష్యంతో కృషి చేయాలని, ఇటువంటి వివాహ వార్షికోత్సవాలు మరెన్నో జరుపుకొని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి ఆశీస్సులతో సంతోషంగా ఉండాలని పలువురు కమిటీ సభ్యులు వారి సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు కమిటీ సభ్యులతో పాటు భూపాలం రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ఉమా చంద్ర మహేశ్వరస్వామి విగ్రహ పున:ప్రతిష్ఠ వేడుకలు

– స్వామిని దర్శించుకున్న మున్సిపల్ ఇన్‌ఛార్జి, ఛైర్మన్

పులివెందుల, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :



పులివెందులలోని బ్రాహ్మణపల్లె రోడ్డులో వెలసిన లక్ష్మినారాయణ కల్యాణ నాగులకట్ట దేవాలయంలో బుధవారం ఉమాచంద్ర మహేశ్వరస్వామి విగ్రహ పున:ప్రతిష్ఠ, నూతన ధ్వజ స్తంభ ప్రతిష్ఠ వేడుకలు వైభవంగా నిర్వహించారు. కొంగనపల్లె కుటుంబ సభ్యుల సౌజన్యంతో అర్చకులు నులిగొమ్ము సాయి భరద్వాజశర్మ ఆధ్వర్యంలో విగ్రహ పున:ప్రతిష్ఠ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి ఆలయంలో ప్రాత:కాల పూజతో ప్రతిష్ఠ కార్యక్రమం ప్రారంభమైంది. శుభ గడియల్లో యంత్రస్థాపన, విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజప్రతిష్ఠ, ప్రాణప్రతిష్ఠ మహా పూర్ణాహుతి, కలశోద్వాసన, కలశ జలమార్జన, గోదర్శనం, జ్వాలాదర్శనం, సర్వజన దర్శనం వంటి కార్యక్రమానికి జరిగాయి. వేద మంత్రోచ్చారణల మధ్య స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిగాయి. ఈ వేడుకలకు మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డి, మున్సిపల్ కమీషనరు నరసింహారెడ్డి, తదితరులు హాజరయ్యారు. స్వామిని దర్శించుకుని పూజలు చేశారు. కొంగనపల్లె కుటుంబ సభ్యులు వారికి శాలువాలు కప్పి తీర్థ ప్రసాదాలు అందించి సత్కరించారు. భక్తాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని పున:ప్రతిష్ఠ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ వేడుకలను తిలకించారు. ఓం నమ:శివాయ నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. కొంగనపల్లె కుటుంబీకులు భక్తులకు అన్నదానం నిర్వహించారు.

## సబ్‌కలెక్టర్‌ను కలిసి ఎమ్మెల్యే మేడా

రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి బుధవారం సబ్‌కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. సబ్‌కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో మొదటిసారి సబ్‌కలెక్టర్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో రెవెన్యూ సమస్యలను ప్రస్తావించారు. సబ్‌కలెక్టర్‌కు జ్ఞాపికను అందజేసి దుశ్శాలువతో సన్మానించారు. సబ్‌కలెక్టర్‌ను కలిసినవారిలో రాష్ట్ర ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి చిదానందగౌడ్, మాజీ మార్కెట్‌కమిటి ఛైర్మన్ పిసి యోగేశ్వర్‌రెడ్డి, ఆసుపత్రి అభివృద్ధికమిటి డైరెక్టర్ హస్తవరం ఉమామహేశ్వర్‌రెడ్డి, వెలకచర్ల గంగిరెడ్డి, విశ్వనాథ్‌రాజు పాల్గొన్నారు.

## అన్నమయ్య థీమ్‌పార్కులో ఆకర్షణీయంగా పనులు చేపట్టాలి

108 అడుగుల విగ్రహం కనిపించేలా ఆకర్షణీయంగా థీమ్‌పార్కు ఉండాలి

టిటిడి జెఇఒ వీరబ్రహ్మం

రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



అన్నమయ్య థీమ్‌పార్కులో సుందరీకరణ పనులు చక్కగా చేపట్టాలని టిటిడి జెఇఒ వి.వీరబ్రహ్మం ఆదేశించారు. బోయనపల్లెలోని అన్నమయ్య థీమ్‌పార్కులో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. సంఘర్షకులకు అవసరమైన అన్నిరకాల మౌళిక సదుపాయాలను కల్పించాలని ఆదేశించారు. ప్రధానంగా తాగునీరు, మరుగుదొడ్లు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. వాహనాల పార్కింగ్‌కు స్థలం ఏర్పాటు చేయాలని సూచించారు. థీమ్‌పార్కులో ఎక్కడా గోతులు, ఎత్తుపల్లాలు లేకుండా చదును చేయాలని ఆదేశించారు. అన్నమయ్య 108 అడుగుల విగ్రహం జాతీయ రహదారిన వెళ్లేవారికి కూడ కనపడేలా ఆకర్షణీయంగా విద్యుద్దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. థీమ్‌పార్కు నిర్మాణంలో భాగంగా వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని అందరిని ఆకట్టుకొనేలా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిటిడి చీఫ్ ఇంజనీరు నాగేశ్వరరావు, విద్యుత్ విభాగం ఎస్ఇ వెంకటేశ్వర్లు, డిప్యూటి ఇఒ నటేష్‌బాబు, గుణభూషణ్‌రెడ్డి, సుబ్రమణ్యం, ఇఇ సుమతి, డిఎఫ్ఒ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బూత్ కన్వీనర్లకు, గృహ సారథులకు కిట్లు పంపిణీ

బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త :



బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని మడకలవారిపల్లె సచివాలయ పరిధిలో బూత్ కన్వీనర్లకు, గృహ సారథులకు బుధవారం సచివాలయాల కన్వీనర్ ఈగ యద్దారెడ్డి ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగనన్న అనే కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కన్వీనర్ ఈగ యద్దారెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులు కృషి చేయాలన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి కుల, మతాలకు, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేస్తూ ప్రజలందరి ఆదరాభిమానాలు పొందారన్నారు. ప్రతి కుటుంబం వద్దకు వెళ్ళి సంక్షేమ పథకాలు అందుతున్నాయా? లేదా? అని అడిగి తెలుసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందే విధంగా కృషి చేయాలన్నారు. గత ప్రభుత్వంలో పొందిన లబ్ధి, ప్రస్తుత ప్రభుత్వంలో పొందిన సంక్షేమ పథకాలను వారికి తెలిసేలా వివరించాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ నాగం సుబ్బారెడ్డి, రూపరాంపేట శివాలయం ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ మడకల రఘురామిరెడ్డి, చెన్నుపల్లె సుబ్బారెడ్డి, 9వ వార్డు కౌన్సిలర్ చెవుల వెంకటేశ్వర్లు, కో ఆప్షన్ మెంబర్ మాలే రామచంద్రారెడ్డి, గుబ్బా వెంకట సుబ్బయ్య, కన్వీనర్ సాంబశివారెడ్డి, కాంట్రాక్టర్ రమణారెడ్డి, సుబ్బరాజు, పలువురు పాల్గొన్నారు.